TIMES OF VARTHA (21-06-24)G_times of varha main (13-2).qxd 6/21/2024 5:51 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | శుక్రవారం, 21 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 338 | పేజీలు 07 | వెల : 6/-

## బొగ్గు గనులను
# వేలం వేస్తే ఊరుకోం...

**అఖిలపక్షంతో ప్రధాని వద్దకు వెళతాం**

**శాపంగా మారింది: భట్టి, తుమ్మల**

**సింగరేణిలోని గనులు సంస్థకే ఇవ్వాలి**

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చొరవ చూపాలి**

**డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి తుమ్మల**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో సింగరేణి పరిధిలో ఉన్న బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం వేలం వేస్తే ఊరుకోబోమని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క చెప్పారు. రాష్ట్రం తరపున పోరాడి తీరతామని స్పష్టం చేశారు. ఖమ్మం కలెక్టరేట్‌లో గురువారం వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బొగ్గు గనులన్నీ వేలం వేసేలా 2015లో కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టానికి ఆనాడు బీజేపీతో పాటు బీఆర్ఎస్ కూడా మద్దతు పలికి ఇప్పుడు దొంగాట ఆడుతున్నాయని ఆరోపించారు. తెలంగాణ ప్రాంత భవిష్యత్తుకు విఘాతం కలిగించేలా సింగరేణి సంస్థను దెబ్బతీసేందుకు గత కేసీఆర్ ప్రభుత్వం ఆనాడు కేంద్ర చట్టానికి మద్దతు పలికిందని ధ్వజమెత్తారు. దీన్ని వ్యతిరేకిస్తూ తాను కాంగ్రెస్ తరఫున లేఖ రాసినట్లు భట్టి గుర్తు చేశారు. గతంలో ఎన్డీయే ప్రభుత్వం సింగరేణి పరిధిలోని కోయగూడెం, సత్తుపల్లి బొగ్గు గనులను కేసీఆర్‌కు సంబంధం ఉన్న కంపెనీలకు అప్పగించిందని ఆరోపించారు. సింగరేణికే ఈ ప్రాంత బొగ్గు గనులను కేటాయించాలంటూ అఖిలపక్షంతో వెళ్లి ప్రధానమంత్రిని కోరతామని తెలిపారు. ఇందుకు కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్రం తరఫున చొరవ తీసుకోవాలని కోరారు. సింగరేణి పరిధిలో ఉన్న అన్ని బొగ్గు బ్లాకులను సంస్థకే కేటాయించాలని శుక్రవారం కిషన్‌రెడ్డిని కోరనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న గనుల్లో 2033 వరకే బొగ్గును తవ్వుకునే అవకాశం ఉందన్నారు. ఆ తర్వాత సింగరేణి మూతపడే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన సింగరేణికి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులను కేటాయించాలని.. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటు సంస్థలకు అప్పగించవద్దని డిమాండ్ చేశారు. ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే తాము కేంద్రంతో పోరాడి తీరతామన్నారు. అవసరమైతే గత చట్టంలో మార్పులు చేసుకోవాలని, తెలంగాణ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఇందుకు సహకరించాలని కోరారు. గోదావరి లోయలోని బొగ్గు నిక్షేపాలను సింగరేణికి కేటాయించకుండా గత టీఆర్ఎస్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ సర్కారు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రైవేటు సంస్థలకు టెండర్లు అప్పగించారని భట్టి ఆరోపించారు. వారికి సన్నిహితమైన ఆరో, అవంతిక, ప్రతిమ ఇన్‌ఫ్రా సంస్థలకు దక్కేలా అప్పటి ప్రభుత్వం వ్యవహరించిందని ధ్వజమెత్తారు. వాస్తవాలను పక్కనపెట్టి ప్రస్తుతం బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తూ సింగరేణి కార్మికులను, ప్రజలను పక్కదారి పట్టించేదుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. గత పదేళ్లలో సింగరేణి సంస్థను ఎలా దెబ్బతీశారో, కార్మికుల సంఖ్య ఎలా కుదించారో అందరికీ తెలుసన్నారు. సింగరేణి కార్మికులు తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించారన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎసలు ఉమ్మడి వ్యూహంతోనే 2015లో బొగ్గు గనులన్నింటినీ వేలం వేసేలా చట్టాన్ని రూపొందించాయని ఆరోపించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. సిగరేణిని కాపాడుకునే విషయంలో కేంద్ర ప్రభుత్వం సహకరించకపోతే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

## వచ్చే ఎన్నికల్లో
# మాదే అధికారం

**వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 88 మంది ఎమ్మెల్యేలతో అధికారంలోకి వస్తాం**

**బీజేపీ కార్యకర్తలకు నమస్కరిస్తున్నా**

**'సెల్యూట్ తెలంగాణ' ర్యాలీలో కిషన్‌రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో తమదే అధికారం అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం తమ పార్టీకి రాష్ట్రంలో 8 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలు ఉన్నారని, రాబోయే శాసనసభ ఎన్నికల్లో 88 మంది ఎమ్మెల్యేలతో అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. కేంద్ర మంత్రులుగా కిషన్‌రెడ్డి, బండి సంజయ్ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో గురువారం 'సెల్యూట్ తెలంగాణ' పేరుతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బేగంపేట విమానాశ్రయం నుంచి నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వరకు బీజేపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీలు, ఎమ్మెల్యేలను సన్మానించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ కార్యకర్తలందరికీ శిరసు వంచి సెల్యూట్ చేస్తున్నానని చెప్పారు. రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ప్రజలను సంఘటితం చేయాలని పిలుపునిచ్చారు. ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ లక్ష్మణ్ మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపును కార్యకర్తలకు అంకితం చేస్తున్నామని తెలిపారు. అనంతరం నేతలు భాగ్యలక్ష్మి ఆలయానికి వెళ్లారు. బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సెల్యూట్ తెలంగాణ కార్యక్రమానికి డుమ్మా కొట్టారు. ప్రస్తుతం రాజాసింగ్ మహారాష్ట్ర పర్యటనలో ఉన్నారని ఆయన సన్నిహితులు చెప్తున్నారు. అయితే అలక వీడకపోవడం వల్లే మహారాష్ట్రలో ఉండిపోయారని పలువురు చెప్పుకుంటున్నారు.

## పేపర్ లీక్‌లను అడ్డుకోవడంలో మోడీ విఫలం

**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ**

**ఢిల్లీ :** మెడికల్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ (నీట్-యూజీ 2024) అవకతవకలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఈ మేరకు ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రశ్నపత్రాల లీకేజీకి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని నిలువరించినట్లు చెబుతున్న మోడీ.. ప్రశ్నాపత్రాల లీకేజీలను ఎందుకు ఆపడం లేదని ఎద్దేవా చేశారు. లీకేజీతో విద్యార్థుల భవిష్యత్తు ఆందోళనకరంగా మారిందని, అందుకే వారు రోడ్లపైకి వస్తున్నారని అన్నారు. పేపర్ లీక్‌లను అడ్డుకోవడంలో ప్రధాని మోడీ విఫలం చెందారని ఆయన విమర్శించారు. పరీక్షల నిర్వహణలో వ్యవస్థాపరమైన లోపాలు కనిపిస్తున్నాయని ఆరోపించారు. నీట్ పరీక్షతో లక్షలాది మంది విద్యార్థులకు అన్యాయం జరిగిందన్నారు. చేయని తప్పులకు విద్యార్థులను శిక్షించినట్లుగా పరిస్థితి ఉందన్నారు.

**నరేంద్ర మోడీ పాలన రోజురోజుకి దిగజారిపోతుంది**

# సింగరేణిపై కాంగ్రెస్,బిజెపి కుట్ర

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సింగరేణిని కార్పొరేట్ గద్దలకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తున్నామని, సింగరేణికి బొగ్గు గనులు కేటాయించ కుండా ఉద్దేశ పూర్వకంగా చేస్తున్న కుట్ర ఇదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. నాలుగున్నరేళ్ల తర్వాత తమ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమ ని, సదరు నిర్ణయాన్ని అడ్డుకుంటామని. వేలంలో పా ల్గొ నే వారు ఆలోచించాలని కోరారు. ఈ నిర్ణయాన్ని కేంద్రం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సింగరేణిని తొమ్మిదిన్నరేండ్లు కాపాడితే, ఇప్పుడు రేవంత్‌రెడ్డి బిజెపితో కలిసి బొంద పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. సింగరేణి మెడపై కేం ద్రం కత్తి పెట్టింది. కేంద్రం పెట్టిన కత్తికి కాంగ్రెస్ సాన పెడుతోంది. వేలం పాటను ఉపసంహరించుకోవాలని కేం ద్రాన్ని కోరుతున్నామన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, సింగరేణిపై కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్‌కు పదహారు సీట్లు వస్తే ఏం చేసుకుంటారని సిఎం రేవంత్ రెడ్డి లోక్ సభ ఎన్నికల సమయంలో మాట్లా డారని ఇప్పుడు ఎపిలో టిడిపి పార్టీకి 16 ఎంపి సీట్లు వచ్చాయని, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా ఆపగలిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బిఆర్ ఎస్ పార్టీ ఒక రక్షణ కవచం, శ్రీరామ రక్ష అని కెసిఆర్ ఈ 25 ఏండ్లలో ఒక్కసారి కాదు వేల సార్లు



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 21-06-2023


# ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. దరఖాస్తులు పెండింగ్ లో ఉండకుండా వెంటదివెంట పరిష్కరించేందుకు చొరవ చూపాలని అన్నారు. డిచ్పల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ గురువారం సందర్శించారు.ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సంబంధిత రెవెన్యూ అధికారులతో పాటు, ఆపరేటర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిలో ఎన్ని పరిష్కరించారు, ఇంకా ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి అని ఆరా తీశారు. పెండింగ్ దరఖాస్తులను రెండు, మూడు రోజుల్లో పూర్తి స్థాయిలో పరిష్కరించాలని గడువు విధించారు. తహసిల్దార్ స్థాయిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్ , పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయి విచారణ చేపట్టిన తర్వాత పరిష్కరించాలని అన్నారు. ఆయా గ్రామాల వారీగా దరఖాస్తులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, వాటి పరిష్కారంలో తాత్సారానికి తావులేకుండా చూడాలన్నారు. నిర్ణీత గడువులోపు ధరణికి సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట డిచ్పల్లి తహసీల్దార్ ప్రభాకర్, ఆర్.ఐ ప్రభురాజ్, కార్యాలయ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# ఉమ్మడి తెలుగు రాష్ట్రాల వినియోగదారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు

**9 మంది జాతీయ, రాష్ట్ర స్థాయి సభ్యుల్లో జిల్లా వాసి సందు ప్రవీణ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వినియోగదారుల ఉద్యమాన్ని మరింత పటిష్టం చేసేందుకు ఏర్పాటు చేసిన తొమ్మిది మంది జాతీయ, రాష్ట్ర స్థాయి సభ్యుల జాయింట్ యాక్షన్ కమిటీ లో జిల్లాకు చెందిన ఇందూరు వినియోగదారుల మండలి సమాఖ్య కార్యదర్శి సందు ప్రవీణ్ ఎంపికయ్యారు. న్యూఢిల్లీలో జరుగుతున్న మూడు రోజుల వినియోగదారుల జాతీయ సమావేశాల్లో జరుగుతున్న చర్చల మేరకు తెలుగు రాష్ట్రాల "వినియోగదారుల జాయింట్ యాక్షన్ కమిటీ" ఏర్పాటయింది. తెలంగాణా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో వినియోగదారుల ఉద్యమాన్ని పటిష్టవంతం చేయడంతో పాటు సభ్యత్వ నమోదు ముమ్మరం చేయడానికి గాను 9 మంది జాతీయ, రాష్ట్ర స్థాయి సభ్యులు సాంబరాజు చక్రపాణి (హైదరాబాద్) శంకర్ లాల్ చౌరాసియా (హైదరాబాద్) మొగిలిచర్ల సుదర్శన్ (వరంగల్) సందు ప్రవీణ్ (నిజామాబాద్) పి. రాజారెడ్డి (తిరుపతి), పసుపులేటి కార్తీక్ (ఒంగోలు), అడుపరెడ్డి గోవింద రావు (విశాఖపట్నం) మామిడి శాంతి దేవ్ మిత్రా (యల్. బి. నగర్) యస్. ఆదిత్య కిరణ్ (కోన సీమ)లతో కమిటీ ఏర్పాటయింది. త్వరలో ఈ కమిటీ రెండు రాష్ట్రాల్లో పర్యటించనున్నదని ప్రవీణ్ తెలిపారు.

# రైతులకు ఇచ్చిన హామీల అమలు చేయాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కిరణ్ కుమార్ ని కలసి వినతి పత్రం అందజేశారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రధానంగా జరిగే క్యాబినెట్ సమావేశంలో రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని, రైతుబంధు రూ.7500లు ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇవ్వాలని, ధరణిలో వస్తున్న సమస్యలను వెంటనే పరిష్కారం చేసి వారికి కూడా రైతుబంధు రుణమాఫీ అమలు చేయాలని, రైతులందరికీ రైతు బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించి ఇప్పటివరకు నష్టపోయిన పంట నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వర్షాకాలం పంట ప్రారంభమవుతున్న సందర్భంగా నాణ్యమైన విత్తనాలు అందించాలని, నాణ్యతలేని విత్తనాలు అమ్మిన యజమానులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు ఎరువులు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తోగటి భూమేశ్వర్, జిల్లా కమిటీ సభ్యులు బొంబాయి నారాయణ, సుజాత, రాజు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూలిపురుగుల మాత్రలను వేసిన ఎంపీడీఓ

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

కల్లడి గ్రామ ఉన్నతపాఠశాల ఆవరణలో, ఎంపీడీఓ శ్రీమతి జె.క్రాంతి ఆరోగ్య సిబ్బందితో కలిసి పాఠశాల విద్యార్థులకు నూలి పురుగుల నివారణమాత్రలు వేశారు. ఈ సందర్భముగా 1-19 సంవత్సరాలు కలిగిన వారందరు ఈ నూలపురుగుల నివారణ మాత్రలు తప్పక వేసుకోవాలని అన్నారు. ఆరోగ్యవంతమైన పిల్లలకోసం ఈ మాత్రలు వేయించాలని, చిన్నపిల్లలకు వారితలితండ్రులు అంగన్ వాడి కేంద్రాలవద్ద గాని, ఆరోగ్యకేంద్రాలవద్ద కాని ఈ మాత్రలను తప్పకుండ వేయించాలని అన్నారు.కార్యక్రమములో. డీపీడీఓ తొ పాటు,కల్లెడి ప్రాథమిక ఆరోగ్యాకేంద్రం డాక్టర్ ప్రకాష్ కుమార్, విస్తీర్ణధికారి ప్రవీణ్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుక్కి సుజాత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు.ఆశవర్కర్లు పాల్గొన్నారు.

# బాలికల కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఐఈఓ రవికుమార్

**కళాశాల నిర్వహణ పట్ల సంతృప్తి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ గురువారం నిజామాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల నిర్వహణ,అధ్యాపకుల పనితీరు సమీక్షించి ప్రిన్సిపల్ ను,సిబ్బందిని అభినందించారు. భవిష్యత్తులో ఇదే విధంగా కళాశాలను అభివృద్ధి పథంలో ముందుకు నడపాలని ఆకాంక్షించారు. 2023-24 విద్యా సంవత్సరంలో నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అత్యుత్తమ ఫలితాలను సాధించడం పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. వెయ్యి మార్కులకు గానూ అత్యధి కంగా రెండవ సంవత్సరంలో 971 మార్కులు బిపీసీ విద్యార్థిని అయేష ఫాతిమా సాధించగా,ఒకేషనల్ మొదటి సంవత్సరం కంప్యూటర్ సైన్స్ లో 500 మార్కులకు గాను 494 మార్క్ లు సాధించడం పట్ల జిల్లా ఇంటర్ విద్య అధికారి సంతృప్తిని వ్యక్తం చేశారు.బాలికల కళాశాలలో గత సంవత్సరం 1100 పై చిలుకు విద్యార్థులతో కళాశాలను ప్రిన్సిపాల్ సమర్థవంతంగా నిర్వహించడం పట్ల జిల్లా ఇంటర్ విద్యాధికారి అభి నందించారు. కళాశాలలో అన్ని సబ్జెక్టులను బోధించడానికి అధ్యా పకులు ఉండడంతో పాటు ప్రయోగశాలలు, లైబ్రరీ, ఫర్నిచర్, మంచినీటి వసతి, మరుగుదొడ్లు, అధునాతన భవనాలతో బాలికల కళాశాలలో తరగతుల నిర్వహణ పట్ల జిల్లా ఇంటర్ విద్యార్థి అధికారి సంతృప్తి వ్యక్తం చేశారు. పేద, బడుగు, బలహీన ,మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో కళాశాలలో అడ్మిషన్లు పొంది ప్రభుత్వ ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అధ్యాపకులు మరింత ఉత్సాహంతో పని చేస్తూ తమ లక్ష్యాన్ని మించి ఫలితాలను సాధించడానికి కృషి చేయాలని ఆదేశించారు. అధ్యాపకుల పని తీరుతో పాటు కళాశాల కార్యాలయ సిబ్బంది,ఫైళ్ళ నిర్వహణ పనితీరును అభినందించారు. సమావేశంలో వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్యను మరింత పెంచేందుకు ప్రిన్సిపాల్తో పాటు అధ్యాపకులు కృషి చేస్తామని అన్నారు.ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పదవ తరగతి పాస్ అయి వచ్చిన ప్రతి విద్యార్థినికి అడ్మిషన్ ఇవ్వడానికి సిబ్బంది అందుబాటులో ఉంటారని కళాశాల ప్రిన్సిపాల్ నుస్రత్ జాహాన్ తెలియజేశారు. అధ్యాపకులు,సిబ్బంది తనకు పూర్తి స్థాయిలో సహకరిస్తూ కళాశాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని ప్రిన్సిపాల్ అన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికుల బకాయి వేతనాలను చెల్లించాలి

**కనీస వేతనాలను అమలు చేయాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లాలోని అలీ సాగర్, గుత్ప, లిఫ్ట్ ఇరిగేషన్ లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు నాలుగు నెలల నుంచి వేతనాలు బకాయిలు ఉండటంతో కార్మికులు సిఐటియు కార్యాలయంలో జరిగిన విస్తృత సమావేశంలో తమ సమస్యలను చర్చించుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ గుత్ప, అలీ సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ లో గత అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు గతంలో కాంట్రాక్టర్ చేసుకున్న ఒప్పందం మేరకు రెండు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించటానికి అంగీకరించారన్నారు. అదేవిధంగా అందరికీ ప్రావిడెంట్ ఫండ్ ను జమ చేయడానికి ఒప్పుకొని రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ వేతనాలను సక్రమంగా చెల్లించకుండా ప్రతిసారి ఏదో ఒక కారణం చెప్పి వాయిదాలు వేస్తూ మూడు, నాలుగు నెలలకు ఒకసారి వేతనాలు ఇస్తున్నారని మండిపడ్డారు. దీని మూలంగా నెల అంతా పనిచేసినప్పటికీ వేతనాలు సక్రమంగా రాకపోవడంతో పూట గడవడం కష్టం అవుతున్న కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఉన్నారు. కార్మికుల వేతనాలను సకాలంలో చెల్లించే విధంగా ఇరిగేషన్ అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో కాంట్రాక్టర్ తమకు తోచిన విధంగా వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వ నిబంధనల మేరకు కనీస వేతనాలను అమలు జరపటం కానీ, ఉద్యోగ భద్రతను కల్పించడంలో కానీ, పిఎఫ్ ఈఎస్ఐ లాంటి మౌలిక సదుపాయాలను అమల్జర్పటంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఫలితంగా కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని, అప్పుల పాలై వడ్డీలు చెల్లించలేక అర్ధాకలితో కుటుంబాలు బతుకుతున్నాయని ఆయన అన్నారు. తమ సమస్యల కోసం కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం తమ సమస్యలను పరిష్కరించాలని లేబర్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో పోరాటానికి సిద్ధమవుతామని తెలియజేశారు. ఈ సమావేశంలో లిఫ్ట్ ఇరిగేషన్ నాయకులు గణేష్, మైపాల్, కార్తీక్, అజయ్, సతీష్, పవన్ తదితరులతోపాటు ఆయా కేంద్రాల కార్మికులు పాల్గొన్నారు

# అన్ని రంగాలలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ కు విశిష్ట పురస్కారాలు

**రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు రామకృష్ణ**

**వైభవంగా 2023 - 24 రోటరీ డిస్ట్రిక్ట్ 3150 అవార్డుల ప్రధానోత్సవం**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహించిన వివిధ సమాజ సేవా కార్యక్రమాలలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ కు అన్ని రంగాలలో విశిష్ట పురస్కారాలు లభించడం హర్షనీయం అని రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు జి. రామకృష్ణ అన్నారు. రోటరీ జిల్లా 3150 ఆధ్వర్యంలో 2023- 24వ సంవత్సర అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమం భద్రాచలంలో జిల్లా గవర్నర్ బుసిరెడ్డి శంకర్ రెడ్డి, అవార్డ్స్ కమిటీ చైర్మన్ చంద్రమౌళి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ప్రధనోత్సవ కార్యక్రమంలో 100 క్లబ్ లలో ప్రదర్శించిన ప్రతిభను గుర్తిస్తూ అవార్డులను అందజేశారు. ఈ సభా ముఖంగా రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ కు అన్ని రంగాలలో విశిష్ట పురస్కారాలు అందించడం జరిగిందని అధ్యక్షుడు రామకృష్ణ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క రోటరీ సభ్యులకు పేరుపేరునా, ముఖ్యంగా మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అందుకున్న అవార్డ్స్ ఈ విధంగా ఉన్నాయి. ఉత్తమ క్లబ్ రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ కు, ఉత్తమ అధ్యక్షునిగా జి. రామకృష్ణకు, అవుట్ స్టాండింగ్ జిల్లా రోటరీ సభ్యునిగా జితేంద్ర మలానికి, గ్లోబల్ గ్రాంట్స్ ద్వారా ఏర్పాటు చేయబోయే ప్రాజెక్ట్ కు, వైబ్రేట్ క్లబ్ గా రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ కు, అలాగే వివిధ విభాగాలలో నిర్వహించిన కార్యక్రమాలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆ కార్యక్రమాలు డిసీజ్ ప్రివెన్షన్ అండ్ ట్రీట్మెంట్, కమ్యూనిటీ ఎకనామిక్ డెవలప్మెంట్, పీస్ బిల్డింగ్ అండ్ కాన్ఫ్లిక్ట్, మెటర్నల్ చైల్డ్ అండ్ హెల్త్, బేసిక్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ అంశాలలో కూడా అవార్డులను ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు సభ్యులైన జితేంద్ర మలాన్ని, జ్ఞాన ప్రకాష్, విజయ రావు, వి. శ్రీనివాసరావు, రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరిక

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తిమ్మినేని పాలెం గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ నుంచి 10 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి అంబటి వెంకటేశ్వరరావు ఆహ్వా నించారు. పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ తెలంగాణ ఉప ముఖ్య మంత్రి ఆర్థిక విద్యుత్ ప్రణాళిక మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గం లో చేస్తున్న అభివృద్ధి చూసి, ప్రజా పాలన అంటే ఏంటోచేసి చూపిస్తున్న భట్టి విక్రమార్క వెంట నడవాలని కోరుకుంటున్నామని తెలిపారు.పార్టీలోకి చేరిన వారు ఎస్కే మిరా సాహెబ్ ,దేశ బోయిన సురేష్ ,చిర్ర రామారావు ,తెల్ల గొర్ల చిన్న లింగ చిలువేరు వెంకన్న, తెల్ల గొర్ల హరీష్ ,ఎస్.కె జాన్ తీరా.ఈ కార్యక్రమంలో చింతకాని మండల ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కన్నెబోయిన గోపి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే పాషా, వివిధఅనుబంధ సంఘ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, తిమ్మినేనిపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ నబి,ఆళ్ల శ్రీనివాసరావు, బద్రి ఖాసిం, కంచు మూర్తి నరేష్, కూచిపూడి కోటేశ్వరావు, దమ్మలపాటి వెంకటేశ్వర్లు, తాళ్లూరు పరిధి బాబు. తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై 24న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పిలుపు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న కలెక్టరేట్ వద్ద చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పిలుపునిచ్చారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏడికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనము, గుడ్డు బిల్లును వెంటనే విడుదల చేయాలని, విద్యార్థులకు ఇచ్చే మెనూ చార్జీలు పెండింగ్ లో ఉన్నాయని, నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టి అప్పులు తీర్చలేక, వడ్డీలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. రాష్ట్రమంతటా గృహ లక్ష్మీ పథకం గ్యాస్ సిలిండర్ రూ.500కు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి అమలు శ్రీకారం చుట్టిందని, మధ్యాహ్న భోజన కార్మికులకు అవసరమైన సబ్సిడీ కింద ఉచితంగా గ్యాస్ బండలు ఇవ్వాలని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల ప్రకారము రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం కార్మికులకు రూ.10వేలు గౌరవ వేతనము అమలు చేయాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాల అమలు చేయాలని, ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఈ డిమాండ్ల పరిష్కారానికై జూన్ 24న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టనున్నామన్నారు. ఈ ధర్నాలో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు సుజాత, డి. లక్ష్మీ, శిరీష, పోశెట్టి, సుదర్శన్ రెడ్డి, రజియా బేగం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కన్న తండ్రి హత్య కేసులో కుమారునికి 5ఏళ్ల జైలు శిక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

మద్యం మత్తులో కన్న తండ్రిని హత్య చేసిన కొడుకుకు ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 1000 రూపాయల జరిమానా విధిస్తూ బోధన్ ఐదవ అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి ఎస్ రవికుమార్ గురువారం తీర్పు వెల్లడించారు. బోధన్ కోర్టు లైజనింగ్ అధికారి శంకర్ తెలిపిన వివరాల ప్రకారం శ్యామ్ రావు తండా కాకలదాస్ తాండ గ్రామపంచాయతీ, వర్ని మండలానికి చెందిన మాలవద్దు ధూప్య నాయక్ భార్య గబ్యబాయ్ లకు ముగ్గురు సంతానం గోపాల్, వినోద్, నవీన్. వినోద్ అనే వ్యక్తికి ఐదు సంవత్సరాల క్రితం సంకభాయి అనే మహిళతో పెళ్లయింది. వారికి ఇద్దరు కొడుకులు ఇంటిపక్కనే రేకుల షెడ్డులో ఉంటారు. వినోద్ కొంతకాలంగా చుట్టుపక్కల గ్రామంలో దొంగతనాలు చేస్తూ పోలీసులకు దొరికి జైలుపాలై బయటికి వస్తుంటాడు. దొంగతనాలు చెయ్యొద్దని చెప్తున్నా తన భార్య సంకబాయతో, నాన్న దూప్యతో గొడవపడుతుండేవాడు. ఈ మధ్యనే వినోద్ ఒక దొంగతనం కేసులో బాన్సువాడ పోలీసులు జైలుకు పంపగా రిలీజ్ అయి వచ్చినాడు. జూన్ 3,2021న సుమారు 10:20 గంటల సమయంలో బాగా తాగి ఇంటికి వచ్చి తన గుడిసెలో ఉన్న తన భార్య సంకాబాయ్ తో అనవసరంగా గొడవపడి కర్రతో కొట్టడం చూసి నిందితుని నాన్న ధూప్య చూసి నీ భార్యను అనవసరంగా ఎందుకు కొడుతున్నావని అడ్డుకోవడం జరిగింది. దీంతో వినోద్ నువ్వు నా భార్య ఇద్దరు రోజు తిడుతుంటారని, నువ్వు ఏంది నాకు చెప్పేది నిన్ను చంపేస్తానంటూ తన చేతిలో ఉన్న కర్రతో అతని నాన్న తల మీద కొట్టడం జరిగింది. దీంతో నిందితుని తండ్రి దూప్య తలకు గాయమై రక్త స్రావం జరిగి దీంతో మరొక కుమారుడు గోపాల్ అతని బావ కితావత్ రవి మరి కొంతమంది కలిసి గాయాలపాలయిన దూప్యను చికిత్స కోసం బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళ్లగా రాత్రి 12 గంటలకు చనిపోవడం జరిగింది. ఈ విషయంలో మలవత్ ధూప్య నాయక్ కుమారుడైన గోపాల్ జూన్ 4న2021వర్ని పోలీసు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఆనాటి ఎస్ఐ జి.అనిల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇన్వెస్టిగేషన్ చేసి సర్కిల్ ఇన్స్పెక్టర్ . పోలీసుల తరఫున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.శ్యామ్ రావు వాదించారు. గురువారం బోధన్ ఐదవ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి ఎస్ రవికుమార్ ముద్దాయికి ఐదు సంవత్సరాల కఠిన కారాగారా శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానాను విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో 18 నెలల సాధారణ జైలు జీవితం అనుభవించాల్సిందిగా తీర్పులో పేర్కొన్నారు. ఈ కేసులో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కే.శ్రీనివాస్, రుద్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జయేష్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్, బోధన్ కోర్టు లైజనింగ్ ఆఫీసర్ కే శంకర్, సీడీవోలుగా దేవలింగం, ప్రసాద్ లున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 21-06-2023


# నీట్ పరీక్ష లీకేజీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

### సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నీట్ పరీక్ష లీకేజీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. సిపిఎం పార్టీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించి,కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.నీట్ పరీక్షలో జరిగిన అవకతవకల పైన సమగ్ర విచారణ జరిపించాలని,బాధ్యుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని,అంతవరకు విద్యాశాఖ మంత్రి బాధ్యతల నుంచి వైదొలగాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.నంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.రమేష్ బాబు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వైద్య విద్యార్థుల కోసం కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షను ఎన్ టి ఏ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్నదని,ప్రధానంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పేపర్ లీకేజీ ఇతర అవకతవకలకు పాల్పడుతున్నాయనే ఉద్దేశంతో 2019 నుంచి దేశవ్యాప్తంగా ఒకే పరీక్ష విధానాన్ని రూపొందించి నిర్వహించటం జరుగుతుందని ఆయన అన్నారు.అందులో భాగంగా ఈ సంవత్సరం 24 లక్షల పైగా విద్యార్థులు నీట్ పరీక్షను రాయటం జరిగిందని, ఈ పరీక్షలకు బిజెపి పాలిత రాష్ట్రాలైన గుజరాత్, బీహార్ రాష్ట్రాలలో ఒక్కొక్క విద్యార్థి దగ్గర 30 నుంచి 50 లక్షల రూపాయల వరకు వసూలు చేసి పేపర్ లీకేజీకి పాల్పడ్డారని ఆరోపించారు.దీని మూలంగా కోట్లాది రూపాయల అవినీతి జరిగిందన్నారు.అంతే కాకుండా కీ పేపర్ ను విడుదల చేసిన మరుసటి రోజే ప్రకటించటం వలన విద్యార్థులు నష్ట పోయారని ఆయన అన్నారు. ఇంతటి అవినీతి అక్రమాల మూలంగా లక్షలాది మంది ప్రజలు ఆందోళన చెందుతుంటే ప్రధానమంత్రి కానీ కేంద్ర ప్రభుత్వం కానీ నోరు మెదపకుండా ఉండటం వలన అవినీతి పరులకు దోచుకోవటానికి అవకాశం కల్పించిన వారవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే బాధ్యత వహించి నీట్ పరీక్ష అవకతవకల సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని, తిరిగి నీటి పరీక్షను నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ద వెంకట రాములు, నూర్జహాన్, శంకర్ గౌడ్,పి.వెంకటేష్,జిల్లా కమిటీ సభ్యులు సుజాత, విగ్నేష్, మహేష్, సూరి, కటారి రాములు,పాల్గొన్నారు

## యోగ గురువులను సన్మానించిన జిసిఐ అల్యూమిని క్లబ్

### అల్యూమిని క్లబ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయానంద్ చేతుల మీదుగా సన్మానాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రపంచ యోగా దినోత్సవం లో భాగంగా జె సి ఐ అలుమ్ని క్లబ్ జోన్ 12 ఆధ్వర్యంలో యోగా గురువులను ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా పతాంజలి యోగా సెంటర్ వినాయక నగర్ లో యోగ గురువులు యోగారత్న ప్రభాకర్, కిషన్, బాల శేఖర్, బంటు సంతోష్, భూమా గౌడ్, గంగాధర్, తిరుమల్, పతాంజలి యోగ సెంటర్ వినాయక్ నగర్ నిర్వాహకులు ఏ. జలంధర్ గౌడ్ ను ఘనంగా సన్మా నించారు.ఈ సన్మాన కార్య క్రమంలో జె సి ఐ అలుమ్ని క్లబ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జీలకర్ర విజయానంద్, పురుషోత్తం రెడ్డి, జోన్ ఆఫీసర్ నయన్, జె సి ఐ ఇందూర్ ప్రెసిడెంట్ మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

నులి పురుగుల నివారణ మాత్రలను పిల్లలు తప్పనిసరిగా వేసుకోవాలని బోధన్ ఆర్డిఓ అంబదాస్ రాజేశ్వర్ సూచించారు.గురువారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా ఉప వైద్యాధికారి విద్య ఆధ్వర్యంలో చేపట్టిన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంలో ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ పాల్గొన్నారు. విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాల కార్యక్రమం ఆరు రోజుల పాటు కొనసాగుతుందని,మాత్రలు తీసు కోనివారు మిగతా ఆరు రోజుల లోపు 1నుండి 19సం.పిల్లలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ మాత్రలు వేసుకుంటే పిల్లల్లో శారీరక మానసిక అభివృద్ధి ఉంటుందని, రక్త హీనత వారి నుండి రక్షించవచ్చని తెలిపారు. బోధన్ డివిజన్ పరిధిలో మొత్తం 96,000 మంది పిల్లలు ఉన్నారని,వారి కోసం 325 కేంద్రాలలో మాత్రలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో సీడీపీఓ జానకి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,వైద్య సిబ్బంది నిర్మల పాల్గొన్నారు.

## శ్రీనివాసరావుకు బెస్ట్ అసిస్టెంట్ గవర్నర్ అవార్డు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు, అసిస్టెంట్ గవర్నర్ మాస్టర్ వి శ్రీనివాసరావు బెస్ట్ అసిస్టెంట్ గవర్నర్ అవార్డును అందుకున్నారు. రోటరీ జిల్లా 3150 గవర్నర్ డాక్టర్ బుసిరెడ్డి శంకర్ రెడ్డి అధ్యక్షతన 100 క్లబ్బులకు సంబంధించిన 2023- 24వ సంవత్సర అవార్డ్స్ కార్యక్రమం భద్రాచలంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చైర్మన్గా చంద్రమౌళి వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో తన పరిధిలోని వివిధ క్లబ్బుల పనితీరును అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రస్థాయిలో అన్ని కోణాలలో సేవా కార్యక్రమాలు, క్లబ్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలలో ఇతర క్లబ్ లతో సహా పోటీపడి అన్ని రకాల అంశాలలో ప్రతిభ కనబరచటంలో తగిన దిశా నిర్దేశం చేస్తూ కీలకపాత్ర పోషించిన నిజామాబాద్ రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు వి.శ్రీనివాసరావు ఉత్తమ అసిస్టెంట్ గవర్నర్గా అవార్డును అందజేశారు. శ్రీనివాసరావు సేవలను గవర్నర్ కొనియాడుతూ గత 30 సంవత్సరాలకు పైగా రోటరాక్ట్ నుంచి సేవలందిస్తూ అంచలంచెలుగా ఎదుగుతూ రోటరీ సభ్యులుగా,రోటరీ కార్యదర్శిగా,రోటరీ అధ్యక్షునిగా,జిల్లా స్థాయిలో వివిధ హోదాలలో ఉంటూ వాటన్నిటికీ న్యాయం చేస్తూ ఈ విధంగా ఉత్తమ అవార్డును అందుకోవడం చాలా అభినందించాల్సిన విషయమని గవర్నర్ సభాముఖంగా ప్రశంసించారు. అంతే కాకుండా రానున్న రోజులలో ఇంకా ప్రతిష్టాత్మకమైన సేవలను అందిస్తూ ఉన్నత హోదాలను అందుకొని ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీత వి.శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా సతీమణి అయిన ఇన్నర్ వీల్ మాజీ అధ్యక్షురాలు జయశ్రీ,వారి కుమార్తెలు రోటరాక్ట్ క్లబ్ సభ్యులు ఆయుశ్రీ, వర్షాశ్రీ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యుత్ శాఖ ఏఈ మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణ శివారులోని ఆటోనగర్ వద్ద గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యుత్తు శాఖ ఏఈ రవిచంద్ర(47) మృతి చెందారు.విద్యుత్ శాఖలో బోధన్ రూరల్ ఏఈగా విధులు నిర్వహిస్తున్న జి.రవిచంద్ర విధుల్లో భాగంగా గురువారం నిజామాబాద్ స్టోర్ కు వెళ్లి తిరిగి బోధన్ కు వస్తుండగా మార్గమధ్యలో డివైడర్కు ఢీ కొని ప్రమాదం జరిగింది.తీవ్ర గాయాల పాలైన ఆయన్ను 108అంబులెన్సులో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ వీరయ్య తెలిపారు.

## నరేంద్ర మోడీ పాలన రోజురోజుకి దిగజారిపోతుంది

### కాంగ్రెస్ పార్టీ పాలనలోనే అధిక అభివృద్ధి జరిగింది
### ఎంపీ అరవింద్ కు సుదర్శన్ రెడ్డి పై మాట్లాడే అర్హత లేదు
### ఎంపీగా గెలిచిన అరవిందుకు శుభాకాంక్షలు తెలుపుతున్నాం
### ఇంజనీరింగ్ కాలేజ్, ఉమెన్స్ కాలేజ్ తో పాటు నిజామాబాద్ స్మార్ట్ సిటీ కోసం కృషి చేయాలి
### దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు ఉంటాయి
### నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కేంద్రంలో ఇటీవల అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ, దేశంలో నరేంద్రమోదీ పాలన రోజు రోజుకి దిగజారిపోతోందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆర్మూర్ రోడ్ లో గల లక్ష్మీ కళ్యాణమండపంలో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులకు, పార్లమెంట్ ఎన్నికల తర్వాత పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే భారతీయ జనతా పార్టీ కేవలం మత రాజకీయాలకే తప్ప ప్రజా పాలనలో విఫల మార్గంలో పయనిస్తుందన్నారు. ఇంకా చెప్పాలంటే ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి అంతా కాంగ్రెస్ పార్టీ పాలనలోనే జరిగిందని ఆయన స్పష్టం చేస్తూ దేశంలో బీజేపీ పాలనపై ఎండగట్టారు. పదేళ్ళలో ప్రభుత్వ ఉద్యోగాల ఉసేలేదని, పేదలకు ఇండ్లు లేవని, రైతులకు సైతం ఎలాంటి ప్రయోజనం కలగలేదన్నారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ హయాంలోనే నిజామాబాద్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. మెడికల్ కాలేజి కాంగ్రెస్ హయాంలోనే వచ్చిందన్నారు. కానీ మత రాజకీయాలతో బిజెపి పబ్బం గడుపుతోందన్నారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని, న్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. పార్టీ పటిష్టత కోసం అన్ని విషయాలలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ ధర్మపురి అరవింద్ పై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.పార్లమెంట్ ఎలక్షన్ల సమయంలో బిజెపి నాయకులు డబ్బులు పంచలేదా అని ప్రశ్నించారు.సీనియర్ నాయకుడు మాజీ మంత్రి బోధన్ నియోజవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పై మాట్లాడే అర్హత ఎంపీ ధర్మపురి అరవింద్ కు లేదన్నారు. వయసుకు తగ్గ మర్యాద ఇవ్వాలని సూచించారు. ఎంపీ అరవింద్ గెలవడం పై శుభాకాంక్షలు తెలుపుతూ నిజామాబాద్ అభివృద్ధికి, ఇంజనీరింగ్ కళాశాల, మహిళా కళాశాల తెచ్చేందుకు, నిజామాబాద్ ను స్మార్ట్ సిటీ కోసం ఎంపీ అరవింద్ కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జీవన్ రెడ్డి, రాష్ట్ర మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హెందన్, పీసీసీ కార్యదర్శి గడుగు గంగాధర్, మాజీ ఎమ్మెల్సీలు అరికెల నర్సారెడ్డి, ఆకుల లలిత, నాయకులు నగేష్ రెడ్డి, నరాల రత్నాకర్, రాంభూపాల్, విక్కీ యాదవ్, పాల్గొన్నారు.

## అధికారులు నిద్ర నటిస్తే చర్యలు తప్పవు

### ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె అధికారులు నిద్ర నటిస్తే చర్యలు తప్పవని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రం లోని శ్రీ శక్తి భవన్ లో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసినప్పటికీ నేడు ప్రతి నెల 191 కోట్లు వడ్డీలు కట్టుకుంటు ప్రజా పాలన సాగిస్తున్నమని చెప్పారు మండలం లో అంగన్వాడీ కేంద్రాల భవనాలు పూర్తి చేయాలని కోరారు ఏ కారణం తో భావన నిర్మాణాలు పూర్తి చేయడం లేదని పంచాయితీ రాజ్ ఏ ఈ నీ నిలదీశారు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారం తో మోతె మండలాన్ని కోదాడ నియోజక వర్గం లోఅభివృద్ధి లోకి తీసుక రావడానికి అధికారులు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని కోరారు మండలం లోని వివిధ గ్రామాలకు రహదారి నిర్మాణానికి సుమారు 13 కోట్ల తో అనుమతులు మంజూరు చేయడం జరిగిందని సుమారు ఆరు నెలలో పనులు పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు మండలం లోని అంగన్వాడీ కేంద్రాల లో 3 టీచర్ ఉద్యోగాలు సహాయకుల ఉద్యోగాలు 5 ఖాలీగా ఉన్నాయని వెంటనే ఖాళీలను భర్తీ చేయాలని ఎమ్మెల్యే కి విన్నవించారు జడ్పీ చైర్మన్ గుజ్జ దీపిక మాట్లడుతూ ఏ పదవి లో ఉన్న లేకున్నా నిరంతరం ప్రజల సమస్యల పట్ల పని చేసే వారికి ప్రజలు గుర్తిస్తారని చెప్పారు యం పి పి ముప్పానీ ఆశ మాట్లాడుతూ పదవి లో ఉన్న సమయం లో సరిగ్గా పనులు చేయడానికి అవకాశం లేదని పదవి ముగింపు సమయం లో ఎమ్మెల్యే సహకారం తో అతి తక్కువ సమయంలో చాల పనులు చేయడం జరిగిందని నే రడవాయి గ్రామం మండల కేంద్రానికి సుమారు 30 కిలో మీటర్లు ఉంటుందని మా గ్రామానికి ప్రత్యేక సబ్ స్టేషన్ నిర్మించాలని ఒక పల్లె దవాఖాన ఒక బస్ స్టేషన్ వెటర్నరీ దవాఖాన ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పద్మావతి నీ అడిగారు వెంటనే ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కలుగజేసుకొని ప్రతి పని రాత పూర్వకంగా ఇవ్వాలని తెచ్చిన నిధులు నిరుపయోగం కావద్దని కోరారు అనంతరం జడ్పీటిసి యం పి టి సి లకు ఎమ్మెల్యే జడ్పీ చైర్మన్ లు సన్మానం చేశారు ఈ కార్యక్రమం లో ఆర్డీఓ జడ్పీ టి సి పందిళ్ళ పల్లి పుల్లారావు యం పి పి ముప్పాని ఆశ తహసీల్దార్ సంఘమిత్ర యం పి డి ఓ హరి సింగ్ యం ఇ ఒ కె గోపాల రావు ఏ ఇ శాంతి ఏ ఓ అరుణ పి ఆర్ ఏ ఇ రంగారావు యం పి టి సి లు పగడాల విద్యా వతి పున్నమ్మ వెంకన్న మధుసూధన్ రెడ్డి కవిత తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాధవరం సుదర్శన్ రావు 66వ జయంతి వేడుకలు..

### సుదర్శన్ రావు నిత్యం కార్మికులకు, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం శ్రమించిన గొప్ప మానవతావాది... బండి రమేష్

### ఘన నివాళులు అర్పించిన ఇంచార్జి బండి రమేష్, జీవీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

దివంగత మాధవరం సుదర్శన్ రావు కార్మిక పక్షపాతి అని కార్మిక లోకానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ కొనియాడారు. సుదర్శన్ రావు 66వ జయంతిని పురస్కరించుకొని మూసాపేట గూడ్స్ షెడ్ రోడ్ లో కార్మికులు ఏర్పాటుచేసిన ఆయన విగ్రహానికి బండి రమేష్ కాంగ్రెస్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సుదర్శన్ రావు నిత్యం కార్మికులకు పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం శ్రమించిన గొప్ప మానవతావాది అన్నారు ఈ సందర్భంగా కార్మికుల నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో రమేష్ పాల్గొన్నారు.స్థానిక అసోసియేషన్లు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సూచించారు నియోజకవర్గ పరిధిలోని ఇందిరానగర్ లో జరిగిన అసోసియేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అంబేద్కర్ యువజన సంఘం విజయం సాధించింది. అధ్యక్షుడిగా పుట్టపాక మధు గెలిచారు ఈ సందర్భంగా బాలనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్ ఆధ్వర్యంలో మధు తో పాటు అసోసియేషన్ సభ్యులు గురువారం బండి రమేష్ ని ను బాలనగర్ లోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రమేష్ వారిని అభినందించారు స్థానిక సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని వాటిని పరిష్కరించేందుకు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 21-06-2023


## ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను గురువారం సందర్శించిన మాజీ శాసనసభ సభాపతి,మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. నూతనంగా నిర్మిస్తున్న పాఠశాల భవనాన్ని పరిశీలించిన పోచారం భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. విద్యార్థినుల సౌకర్యం కోసం నిర్మిస్తున్న టాయిలెట్స్ ను వెంటనే పూర్తి చేసి అందు బాటులోకి తీసుకు రావాలన్నారు.అనంతరం విద్యార్థినుల కోసం తయారు చేస్తున్న మద్యాహ్న భోజనాన్ని పరిశీలించిన పోచారం విద్యార్థినులతో కాసేపు సంభాషించారు. మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు డి. అంజిరెడ్డి, సొసైటీ చైర్మన్ ఎర్వల కృష్ణారెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు పోచారం వెంట ఉన్నారు.

## అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి సన్మానించిన జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కేరళలోని జూబ్లి మెమోరియల్ హాల్,త్రివేంద్రం నందు 7వ, 8వ9 జూన్‌లో జరిగిన 12వ చెస్ బాక్సింగ్జాతీయఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ తక్కడపల్లికి సీనియర్ మహిళా విభాగంలో 3 బంగారు పతకాలు, సీనియర్ పురుషుల విభాగంలో విజయ్ రాఘవేంద్ర రావు వెండి పతకం సాధించారు. అంతర్జాతీయ పోటీలకు అర్హత సాధించిన తక్కడపల్లి క్రీడాకారులను జహీరా బాద్ ఎంపీ. సురేష్ శెట్కార్ నారాయణ్ ఖేడ్ లోని స్వగృహంలో ప్రత్యేకంగా గురువారం ఘనంగా సన్మానించారు.అంతేకాకుండా త్వరలో బీ.జే.జే. అంతర్జాతీయ స్థాయి పోటీలకు పాల్గొనడానికి వెళ్తున్న ప్రతిభ తక్కడ్పల్లిని అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, క్రీడాభిమానులు, తదితరులు, పాల్గొన్నారు

## బాన్సువాడలో యోగాసన, ప్రణాయామ, ధ్యాన శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

దశాబ్ది వఅంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తేదీ 21-6- 2024 నాడు సరస్వతి శిశు మందిర పాఠశాల బాన్సువాడ యోగాసనా , ప్రాణాయామ ,ధ్యాన శిబిరము పతంజలి యోగ సమితి బాన్సువాడ, ఆధ్వర్యంలో రఘువీరా యోగాచార్య ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుంది.ఆసక్తి కలిగిన వారు అధిక సంఖ్యలో పాల్గొని లాభాన్వితులు కావాలని కోరుచున్నాము.ఉదయం 5 30 గంటల నుండి 7 గంటల వరకు,మహిళలకు , పురుషుల కువచ్చునప్పుడు ఆసనము తెచ్చుకోగలరు అని వారు సూచించారు. మరిన్ని వివరముల కొరకు..9030686384, 9494026684... నంబర్లకు సంప్రదించాలని వారు కోరారు.

## మత్తు పదార్థాలతో సంబరాలు జరుపుకునే సంస్కృతి సంతరించుకుంది

### దీని నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి

### అవగాహన సదస్సులు, ర్యాలీలతో నిర్మూలన సాధ్యం

### ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ ఆకుల విశాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నేటి రోజుల్లో ప్రతి శుభకార్యంలో, ప్రతి విజయోత్సవంలో ఈ తరం యువత మత్తు పదార్థాలు సేవిస్తూ సంబరాలు జరుపుకుంటున్న సంస్కృతి సంతరించుకుందని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల విశాల్ అన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు బానిసలు అయిన వారికి అవగాహన కల్పించేందుకు ఈనెల 22, 23వ తేదీలలో ఇండియన్ సైకియాట్రిక్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్ బ్రాంచ్, డాక్టర్ విశాల్ ఆకుల డ్రగ్ డి అడిక్షన్ సెంటర్, ఇందూర్ న్యూరో సైకియాట్రిక్ ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో పదవ మహాసభలు స్థానిక కృష్ణ హోటల్ లో నిర్వహించినట్లు డాక్టర్ విశాల్ ఆకుల తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ తరం యువత పలు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని తెలిపారు. చిన్ననాటి నుంచే విద్యార్థి దశలో మొబైల్ ఫోన్లకు అలవాటు పడిపోతున్నారని తెలిపారు. అదేవిధంగా యువత సైతం ఆన్లైన్ బెట్టింగ్ ల మోజులో పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నా పరిస్థితులు ఎన్నో చూస్తున్నామని అన్నారు. ఇలాంటి వ్యసనాలకు బానిసలు అయిన వారిని సన్మార్గంలో మళ్లించేందుకు ఈ విధమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించని పక్షంలో భావితరాలకు మనుగడ ఉండదని ఆయన

తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 22, 23 తేదీలలో శని, ఆదివారాలలో రాష్ట్ర స్థాయి మహాసభలు మాధవ నగర్ లోని స్థానిక కృష్ణ హోటల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి వివిధ జిల్లాల మానసిక వైద్య నిపుణులు, పిజి విద్యార్థులు హాజరవుతారన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పురస్కరించుకొని 23వ తేదీన డ్రగ్స్ మహమ్మారిపై ప్రజలకు సందేశాన్ని అందించేందుకు ఒక అవగాహన సదస్సును ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. అదేవిధంగా వివిధ కళాశాల పాఠశాల విద్యార్థులతో వాక్ ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ వాక్ లో ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు జీలకర్ర విజయనంద్, జీవన్రావు, జగదీష్ పాల్గొన్నారు.

## పార్టీలు మారే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలా?

### టిడిపిలో గెలిచి టిఆర్ఎస్ లో చేరారు

### ఉద్యమకారులను అణిచివేసి ఉద్యమ ద్రోహులకు పెద్దపీట వేశారు

### ఎన్నికల కోడ్ కారణంగా విధులు మంజూరు చేయకూడదు

### అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తా అంటారు

### మరోవైపు ఎంపీ ఈటల రాజేందర్ ను కలుస్తానంటారు

### తిరిగి టిడిపిలోకి వెళ్తారా మిత్రపక్షమైన బిజెపిలోకి వెళ్తారా

### అభివృద్ధి ఎక్కడ ఆగిందో ఎమ్మెల్యే కృష్ణారావు ప్రజల కు బహిర్గతం చేయాలి

### అభివృద్ధిపై రివ్యూ పేరుతో అధికారులను బెదిరించడం సరికాదు

### అభివృద్ధిపై సమీక్ష జరిపితే జోనల్ కార్యాలయంలో జలపాలి

### కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం తగదని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభివృద్ధి పనులు నిలిచిపోయాయని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శించిన నేపథ్యంలో కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొంది అప్పటి టిఆర్ఎస్ అధికార పార్టీ అభివృద్ధి పేరుతో టిఆర్ఎస్ లో చేరిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులను అణిచివేస్తూ ఉద్యమ ద్రోహులకు పెద్దపీట వేస్తూ నిజం కాదా అని

ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో అధికారులతో క్యాంప్ కార్యాలయంలో రివ్యూ చేసి అధికారుల ను బెదిరించే విధంగా (బ్లాక్ మెయిల్) వ్యవహరించడం సరికాదన్నారు. రివ్యూ మీటింగ్ ని నిర్వహిస్తే జోనల్ కార్యాలయంలో గతంలో నిర్వహించలేదా అసలు క్యాంప్ కార్యాలయం నిర్వహించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రివ్యూ మీటింగ్స్ పూర్తయిన తర్వాత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి కోసం తనకంటే చిన్నవాడైన సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తానని మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. మరోవైపు ఎంపీ ఈటల రాజేందర్ ను సైతం కలుస్తానని ప్రకటించారు. అదేవిధంగా నియోజ కవర్గంలో అభివృద్ధి మూడు నెలలుగా కుంటు బడిపోయిందని మాట్లాడటం సరికాదన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా నెల రోజులకు పైగా ప్రభుత్వ నిధులు కేటాయింపులు జరుపకూడదనే విషయం మీకు తెలియదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజలు సుభిక్షంగా ఉంటే కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పార్టీలు మారిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బిజెపిలో చేరుతారా ఆయనకు రాజకీయ బిక్ష పెట్టిన తెలుగుదేశం పార్టీలో చేరుతారా అనే అనుమానాలు ప్రజలకు ఉన్నాయని ఆ విషయాన్ని బహిర్గతం చేయాలని శేరి సతీష్ రెడ్డి డిమాండ్ చేశారు. అధికారులను పిలిపించుకొని ప్రభుత్వంపై విమర్శలు చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభివృద్ధిపై తన ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు...

## రోగులకు మెరుగైన సేవలు అందించాలి... ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి....




టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణంలోని మాత శిశు ఆసుపత్రిలో గురువారం సోమేశ్వర గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ వైద్యులు హిమబిందు, అశ్విన్ రెడ్డిలు పలు పరికరాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 3 లక్షలు విలువైన వైద్య పరికరాలను అందజేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రికి పర్యవేక్షకులు డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్, రఘుపతి రెడ్డి, సతీష్ రెడ్డితోపాటు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, ఎజాజ్, తదితరులు, పాల్గొన్నారు.

## డీఎస్పీ , సిఐ లను సన్మానించిన బాన్సువాడ పట్టణ మైనార్టీ ముఖ్య నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బక్రీద్ పండుగ ను బాన్సువాడ ప్రజలు అత్యంత శాంతి సామరస్యం గా జరుపుటకు లా అండ్ ఆర్డర్ ను కంట్రోల్ లో పెట్టి పట్టణం లో ఎలాంటిఅవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చేసిన కృషిని ప్రశంసిస్తూ డీఎసీ సత్యనారాయణనీ, పట్టణ సి. ఐ.కృష్ణ నీ గురువారం ఘనంగ శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేసిన శాదీఖానా చైర్మన్ అబ్దుల్ వాహేబ్ పాల్గొన్న మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డీ.యూసుఫ్ , సోషల్ మీడియా కన్వీనర్ బి ఆర్ ఎస్ నాయకులు సయ్యద్ ఇలియాస్ అలీ, బగ్బాన్ కమిటీ మాజీ సదర్ షేక్ అజీమ్ ,బి ఆర్ ఎస్ నాయకులు కలిం, తదితరులు, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం కేసులో 3నెలల జైలు శిక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా ట్రాక్టర్ ను నడుపుతూ సైకిల్ పై వెళుతున్న వారిని ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయలై కాళ్ళు విరిగిన ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ కు మూడు నెలల జైలుశిక్ష, 15వేల జరిమానా విధించింది బోధన్ కోర్టు. వివరాలిలా ఉన్నాయి. 2017వ సంవత్సరంలో ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన మరాఠీ నాగరాజు అనే వ్యక్తి మట్టిలోడ్ తో ట్రాక్టర్ ను అజాగ్రత్తగా నడుపుతూ వడ్డేపల్లి గ్రామ శివారులో సైకిల్ పై వెళుతున్న భరత్, ఈశ్వర్ అనే ఇద్దరికి ఢీకొనగా వారికి తీవ్ర గాయలై కాళ్ళు విరిగాయి.దీంతో బాధిత కుటుంబీకులు ఎడపల్లి పోలీసులకు పిర్యాదు చేసారు. ఈ క్రమంలో ఇరువురి వాదనలు విన్న బోధన్ కోర్టు అడిషనల్ జడ్జి సాయి శివ గురువారం నిందితుడు మరాఠీ నాగరాజుకు మూడు నెలల జైలు శిక్ష, బాధితులకు 15వేల నష్టపరిహారం అందజేయాలని తీర్పునిచ్చారు.

## సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో అగ్నిప్రమాదం

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలో అగ్నిప్రమాదం సంభవించింది. ఆలుగడ్డ బావి వద్ద 2 స్పేర్ కోచ్‌లలో మంటలు చెలరేగాయి. వాటిలో ప్రయాణికులెవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. సికింద్రాబాద్ కోచ్ మెయింటెనెన్స్ వాషింగ్ లైన్లో ప్యాంట్రీ కార్ అగ్ని ప్రమాదానికి గురైంది. కోచ్‌ను దక్షిణ మధ్య జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ సందర్శించారు. సికింద్రాబాద్ కోచింగ్ డిపోకు సంబంధించిన వాషింగ్ లైన్‌లో గురువారం ఉదయం సుమారు10.30 గంటలకు మెయింటెనెన్స్ కోసం నిలిచియున్న ప్యాంట్రీ కార్ కోచ్‌లో మంటలు చెలరేగాయి. కోచ్ మెయింటెనెన్స్ సిబ్బంది కోచ్ నుండి పొగలు రావడాన్ని గమనించిన వెంటనే సంబంధిత అధికారికి సమాచారం అందించారు. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వ అగ్నిమాపక అధికారులకు కూడా సమాచారం అందించారు.స్టేషన్‌లోని రైల్వే సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని అందుబాటులో ఉన్న అగ్నిమాపక పరికరాలతో మంటలను అదుపు చేశారు. అదే సమయంలో, మంటలు ఇతర కోచ్ లకు వ్యాపించకుండా అగ్నికి గురైన కోచ్ ను ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా ఇతర కోచ్ల నుండి వేరు చేశారు.

## నులిపురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

### నులి పురుగుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే ఉత్తమం : వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాలలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు నులి పురుగులు నివారణ కొరకు ఉచిత మందులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ సంబంధిత సిబ్బంది మాట్లాడుతూ నులి పురుగులు చాలా ప్రమాదకరమై నవి, పిల్లలు అపరిశుభ్రమైన ప్రదేశాల్లో ఎక్కువగా ఆటలు ఆడటం, మల విసర్జన ద్వారా నులి పురుగులు వ్యాప్తిచెందే అవకాశా లున్నాయని అన్నారు. ఈ నులి పురుగుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే ఉత్తమం అన్నారు. అలాగే భోజనం చేసే ముందు తప్పకుండా చేతులు శుభ్రంగా కడుక్కోవాలి, పరిశుభ్రమైన నీటిని తాగాలి అని అన్నారు. పిల్లలందరూ వైద్య నిపుణులు, ఉపాధ్యాయులు చెప్పినవి శ్రద్ధగా విని ఆరోగ్యంగా ఉండలని అన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ చంద్ర, పాఠశాల ఎచ్.ఎం రాధ పద్మజ, ఉపాధ్యాయులు, శానిటేషన్ ఇంచార్జి మనోహర్ రెడ్డి, వైద్య సిబ్బంది ప్రియాంక, సుజిలీల, జ్యోతి, శశిరేఖ, సంతోషి, రాజ్యలక్ష్మి, ఆశాస్.కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, విఠల్ ప్రసాద్, పోశెట్టిగౌడ్, కాయితి నరసింహులు, సంతోష్ బిరాదర్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 21-06-2023


## పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్లు ఉచితంగా పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం పిల్లలకు నులి పురుగులు రాకుండా సులభంగా నివారించడానికి ఆల్బెండజోల్ టాబ్లెట్లను తెలంగాణ ప్రభుత్వం తరఫున ఉచితంగా పంపిణీ చేశారు.ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్ను కళాశాలలు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల వద్ద ఆరోగ్య సిబ్బంది ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది మాట్లాడుతూ ఆల్బెండజోల్ టాబ్లెట్ను తప్పకుండా అందరికీ వేయించాలని సూచించారు. కమిషనర్ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, మిషన్ డైరెక్టర్ ఎన్హెచ్ఎం, తెలంగాణ వారి ప్రత్యేక కృషితో ఈ కార్యక్రమ విజయవంతమైందని తెలిపారు. బాన్సువాడ మండలంలోని అన్ని గ్రామాలలో గల పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, కళాశాలలో ఆరోగ్య సిబ్బంది సహకారంతో ఆల్బెండజోల్ టాబ్లెట్లు విద్యార్థులకు అందజేసినట్లు హెచ్ ఈ ఓ సాయిలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు, పాఠశాల, కళాశాల, అంగన్వాడి, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## అశోక్ సాగర్ చెరువులో పడి వ్యక్తి ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జన్కంపేట్ గ్రామ సమీపంలోని లోని అశోక్ సాగర్ చెరువులో గురువారం వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు...ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... బోధన్ పట్టణం రాకాసిపేట్ ప్రాంతానికి చెందిన భోగేవార్ రమేష్(35) గత రెండు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయాడని,గురువారం ఉదయం అశోక్ సాగర్ చెరువులో శవమై తేలాడని ఆయన తెలిపారు.కుటుంబీకులను విచారించగా కొంతకాలంగా కుటుంబ కలహాలు ఉన్నాయని,దీనితో తీవ్ర మానసస్తాపం చెంది చెరువులో పడి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై వివరించారు.ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్టు ఎస్ ఐ వంశీ కృష్ణ రెడ్డి తెలిపారు.

## కలెక్టర్కు వినతి పత్రం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

జగన్నాధపురం గ్రామంలో ఉన్న డంపింగ్ యార్డ్ ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్నదని డంపింగ్ యార్డ్ ని మరోచోటకి మార్చగలరని జగన్నాధపురం కాంగ్రెస్ నాయకులు ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ గని, ఎంపీడీవో ని కలిసి వినతి పత్రం అందజేశారు.

## సుదర్శన్ రావు జయంతి ఘన నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

పేదల పెన్నిధి, బడుగుల ఆశాజ్యోతి, తెలంగాణ ఉద్యమకారుడు స్వర్గీయ మాధవరం సుదర్శన్ రావు జయంతి సందర్భంగా మూసాపేట్ గుడ్ షెడ్ రోడ్ లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొని, సుదర్శన్ రావు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, అనంతరం మాట్లాడుతూ కీర్తిశేషులు మాధవరం సుదర్శన్ రావు మా అందరి హృదయాలలో చిరస్థాయిగా ఎప్పటికీ నిలిచిపోతారాని, భౌతికంగా, మా మధ్యన లేకపోయినా వారి యొక్క ఆలోచనలు, చేసినటువంటి సేవా కార్యక్రమాలు, రాష్ట్ర సాధనలో వారి యొక్క పాత్ర ఎన్నటికీ మర్చిపోలేనిధని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారికి ఘన నివాళులు అనిపిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ రావు కుమారుడు అభిలాష్ రావు, రఘు, విజయ్ కుమార్ ,సునీల్, రామ్మోహన్, దుర్గాప్రసాద్, అనిల్, శివరాజ్, హమాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కార్పొరేట్‌తో పేద విద్యార్థులకు విద్య దూరం

### అక్రమ పుస్తకాల దందాతో విద్యార్థుల జీవితాలతో చెలగాటం

### గుర్తింపులేని పాఠశాలలను వెంటనే మూసివేయాలి

### ఎన్ఎస్ యుఐ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్

టైమ్స్ఆఫ్ వార్త-చౌటుప్పల్:

కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు పెంచి పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నాయని ఎన్ఎస్ యుఐ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్ అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని రాజీవ్ స్మారక్ భవన్ లో ఎన్ఎస్ యుఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాచకొండ భార్గవ్ మాట్లాడుతూ... మండలంలోని ప్రైవేట్ విద్యాసంస్థలు యాజమాన్యాలు డొనేషన్లు, అడ్మిషన్లు, స్టేషనరీ, పుస్తకాల అమ్మకాల అక్రమ దందాలకు అంతే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాలు స్టేషనరీతో పాటు స్కూల్ డ్రెస్సులు, సాక్సులు, స్కూల్ బ్యాగులతో పాటు పుస్తకాలు నోట్ బుక్స్, టై, బెల్టులు షోరూములను మించి అమ్మకాలు కొనసాగిస్తూ లక్షల్లో ఆర్జిస్తున్నారని ఆరోపించారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఎలాంటి క్రయవిక్రయాలు చేయకూడదని నిబంధనలు ఉన్నప్పటికి పాటించకుండా పేద మధ్యతరగతి విద్యార్థుల నుండి లక్షలాది రూపాయలతో వ్యాపారాలు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఫీజుల విషయంలో ఫీజుల రేటు చూస్తుంటే విద్యార్థి తల్లిదండ్రుల గుండెల్లో గుబుల్ మంటుందన్నారు. పాఠశాలలో కనీసం జాతీయగీతం విలపించడానికి చోటు లేని పాతబడిన మిద్దెలపై అనుమతులు పొంది విద్యార్థులకు అనర్హుల చేత విద్యాబోధనల నిర్వహిస్తున్నారని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈనెల 12వ తేది నుంచి ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థలను 2024అకాడమీ ప్రారంభించింది. దీంతో చౌటుప్పల్ మండలంలోని ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాల అక్రమ దందాకు తెరలేపారు. పేద విద్యార్థులకు ఆర్థిక భారం నుండి కాపాడడం కోసం ఎన్ ఎస్ సి ఐ విద్యార్థి సంఘాలు నడుము బిగించిం దన్నారు. ప్రతి పాఠశాలలోనే అమ్మకాలను నిలిపివేయాలని విద్యసంస్థల యజమానులకు తెలిపినప్పటికీ పట్టించుకోకపోవడంతో అమ్మకాలపై తీవ్రంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు దృష్టికి తీసుకెళ్లామని గుర్తు చేశారు. ప్రైవేట్ స్కూళ్లలో అక్రమంగా పుస్తకాలను విక్రయిస్తున్నారని, దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అలాంటి స్కూళ్లపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఎన్ఎస్ యుఐ అండగా ఉంటుందని, ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే దిశగా వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు బోయ నవీన్, మున్సిపల్ నాయకులు ఎర్ర శ్రీధర్, ఎర్ర శ్రవణ్, డాకోజి అజయ్, నాగులవంచ సాయికుమార్, మధు, శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 22న బాన్సువాడలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సభ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఎస్ ఎం బి ఫంక్షన్ హాల్ లో మనందరి అభిమాన నాయకులు పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ముందు ఎన్నడూ లేనంత మెజారిటీ ఓట్లు సాధించడానికి కారణమైన యోధుడు ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ, ఎంపీగా ఎన్నికైన సురేష్ కుమార్ షెట్కార్ అతిథులుగా విజయోత్సవ సభ నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలు పేర్కొన్నారు. అలాగే సభ కన్నా ముందు ఉదయం 10:00 గంటలకు కొయ్యగుట్ట అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించి కొయ్యగుట్ట నుండి ఎస్ ఎం బి ఫంక్షన్ హాల్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయవలసి నదిగా బోయిడి లక్ష్మణ్ ముదిరాజ్ సోషల్ మీడియా ఇన్ఛార్జ్ బాన్సువాడ నియోజకవర్గం కోరారు.

## నేషనల్ డి వార్మింగ్ డే

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నేషనల్ డి వార్మింగ్ డే కార్యక్రమం మండలంలో అన్ని గ్రామాలలో ప్రైవేటు మరియు ప్రభుత్వ పాఠశాలలో అంగనవాడి కాలేజీలలో ఒకటి నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు 400 ఎంజి పంపిణీ చేయడం జరిగినది మండలంలోని మొత్తం పిల్లలు 65 89 కి గాను 65 14వ ఈరోజు వేయబడినది. మిగిలిన పోయిన పిల్లలకు మా పప్ కార్యక్రమం కింద ఈ నెల 27వ తారీఖున గుర్తించి వేయటం జరుగుతుంది .ఈ కార్యక్రమం మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ పర్యవేక్షణలో మండలంలోని సీతంపేట ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించినారు మండలంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండ నిర్వహించనైనదని చెప్పినారు ఈ కార్యక్రమంలో మండలంలోని ఆశాలు మరియు ఏఎన్ఎం లు మండలంలోని పిడిఎమ్ఓస్ సూపర్వైజర్లు వీరేందర్,కృష్ణారావు,పండరీబాయి పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే (ఐజెయు) రాష్ట్ర కార్యదర్శిగా కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

టీయూడబ్ల్యూజే(ఐజెయు) రాష్ట్ర కార్యదర్శిగా కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మంలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్న శ్రీకాంత్ రెడ్డికి రాష్ట్ర కార్యవర్గంలో కీలక పదవీ లభించింది.22 ఏళ్లుగా జర్నలిస్ట్ గా రంగారెడ్డి జిల్లాలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించిన శ్రీకాంత్ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్నారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ముందుండే శ్రీకాంత్ రెడ్డి ఉమ్మడి రంగారెడ్డి,ప్రస్తుత రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా అందరి మన్ననలు పొందారు. జిల్లాలోని జర్నలిస్టులకు ఏ ఆపద వచ్చిన ముందుంటారని,ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో సేవలు అందించి మంచి పేరు తెచ్చుకొని జిల్లా పేరును అగ్రస్థానంలో నిలపాలని జిల్లా జర్నలిస్టులు ఆకాంక్షిస్తున్నారు.రాష్ట్ర కార్యదర్శిగా శ్రీకాంత్ రెడ్డి ఎన్నికవ్వటం పట్ల జిల్లాలోని ఆయా నియోజలవర్గాల,మండలాల యూనియన్ నేతలు,జర్నలిస్టులు,ప్రెస్ క్లబ్ ల నేతలు హర్షం ప్రకటించారు.జర్నలిస్టుల గొంతుకగా పనిచేస్తా :శ్రీకాంత్ రెడ్డి జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ వారి గొంతుకగా ఉంటానని నూతన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికవ్వటానికి సహకరించిన యూనియన్ సీనియర్ నేతలకు,33 జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులకు,నేషనల్, రాష్ట్ర కౌన్సిల్ సబ్యులకు, జర్నలిస్ట్ సోదరులకు ధన్యవాదాలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. అర్హులైన వారందరికీ అక్రిడేషన్ కార్డులు అందేలా కృషి చేస్తామన్నారు. రైల్వే రాయితీని పునరుద్ధరించేలా కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాము అన్నారు.మహాసభల్లో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రెవిన్యూ, సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి లు ఇళ్ల స్థలాల పట్టాలపై ఒక స్పష్టమైన హామీ ఇచ్చారని ఇది ఎంతో గొప్ప శుభవార్త అని పేర్కొన్నారు. మహాసభల్లో చేసిన తీర్మానాలను ముందుకు తీసుకెళ్లి అందరికీ అండగా ఉంటామన్నారు.

## కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు గురువారం మండల కేంద్రం పి డీ యస్ యు ఆధ్వర్యం లో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కి మండల కేంద్రం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యల్ యన్ రాజు తెలిపారు మండలం లో 29 గ్రామాలు 10 ఆవాస గ్రామాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు సూర్యాపేట కు వెళ్లి చదవాలంటే సుమారు 20 నుంచి 30 కిలో మీటర్ల దూరం ఉన్నదని కూసుమంచి కి వెళ్లన్న 20 నుంచి 30 కిలోమీటర్లు దూరం ఉంటుందని పెద మధ్యతరగతి కుటుంబాలకు విద్యా అందుబాటులో లేక పోవడం తో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మండల కేంద్రం లో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నీ కోరారు ఈ కార్యక్రమం లో తురక వీరాస్వామి చిరంజీవి పాల్గొన్నారు

## నేషనల్ టెస్టింగ్ సెంటర్‌నీ రద్దు చెయ్యాలి

### సుప్రీంకోర్టు న్యాయ మూర్తి తో విచారణ జరిపించాలి

### సీపీఎం బాలానగర్ మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

బాలానగర్ శ్రీ శ్రీ నగర్ సీపీఎం పార్టీ ఆఫీసు లో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన , ఎన్ టి ఏ ( నేషనల్ టెస్టింగ్ సెంటర్)) పరీక్ష లో అవకతోవకలు జరిగాయి అని పరీక్ష లను రద్దు చేసి, సుప్రీంకోర్టు న్యాయ మూర్తి తో న్యాయ విచారణ జరిపించాలని సీపీఎం పార్టీ బాలానగర్ మండల కార్యదర్శి, కూకట్పల్లి మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, ఎం. శంకర్ లు కేంద్ర ప్రభుత్వం నీ డిమాండ్ చేశారు పేద, మధ్యతరగతి పిల్లలు కష్టపడి ఎన్ టి ఏ పరిక్ష రాయాలని చూస్తే పరీక్ష పేపర్ నీ 30లక్ష ల నుండి 50లక్షల కు అమ్మేసి విద్య వ్యవస్థ ను నీరు గార్చారు అని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి భాధ్యుల పై చర్యలు తీసుకోవాలని, పేపర్ లీకేజీ కి ప్రధాన మంత్రి బాధ్యవ వహించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో దామోదర్, తాజ్ ,రాము,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## అంబటి చిత్రపటానికి డిప్యూటీ సీఎం నివాళి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు అంబటి వెంకటయ్య చిత్రపటానికి ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక ,విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యుల్ని పరామర్శించినారు. కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యం, మాజీ శాసన మండల సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు ,మండల కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, కొప్పుల గోవిందరావు, బందెల నాగార్జున, ఆలస్యం బసవయ్య, అనగాని మంగారావు గౌడ్,కంభం వీరభద్రం ,నారగాని శ్రీనివాసరావు,ముత్తినేని వెంకటేశ్వర రావు, వెచ్చ మంగపతి రావు, కంభం వీరభద్రం ,ఎంపీటీసీ సభ్యులు కంభం సరోజిని, ఎల్లంపల్లి సతీష్ ,ఆలస్యం శంకర్,నెల్లూరు రమేష్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు అంబటి సైదేశ్వర రావు, నెల్లూరు రమేష్ ,అంబటి వెంకటి ,అంబటి సత్యనారాయణ, వివిధ గ్రామాల పాస్టర్లు ,గ్రామస్తులు గింజుపల్లి బాలకృష్ణ , బైరు వెంకటేశ్వర్లు, కందిమల్ల రవి , అనగాని ఎల్లయ్య ,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,కుటుంబ సభ్యులు అంబటి శరత్ బాబు, రాజేంద్రప్రసాద్ ,పద్మ, శ్రీ లక్ష్మీ పునీత్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 21-06-2023


# ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి ఘన స్వాగతం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

గ్రామప్రజలు నాయకులు ఆడబిడ్డల పలకరింపులతో, పూలమాలతో, టపాసులశబ్దాలతో, జై భట్టి నినాధాలతో పల్లెను మార్మోగించి ప్రజలు, అభిమానులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. అభివృద్ధే అజెండాగా ప్రజల క్షేమమే పరమావధిగా దూసుకెళ్తున్న మధిర శాసనసభ్యుడు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖమంత్రి, మరియు విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క చింతకాని మండలం నాగులవంచ సీతంపేట మరియు తిమ్మినేనిపాలెం గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్య క్రమాలకు శంఖుస్థాపన చేశారు. నాగులవంచ గ్రామంలో శ్రీ కోదండ రాముని ఆలయాన్ని సందర్శించిన అనంతరం నాగులవంచ నుండి పొలంపల్లి గ్రామానికి 5 కోట్ల 50 లక్షల రూపాయల బీటీ రోడ్ల పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం నాగుల వంచ నుండి తిమ్మినేనిపాలెం వయా సీతంపేట గ్రామానికి సంభందించి 6 కోట్ల 75 లక్షల రూపాయల బిటి రోడ్లను శంకుస్థాపన చేశారు. తిమ్మినేని పాలెం నుండి పొలంపల్లి వయా చిన్నమండవ గ్రామాలకు సిఆర్ఆర్ 2024-25 నిధుల నుండి 9 కోట్లవ్యయంతో నిర్మించే బిటి రోడ్ల నిర్మాణ శిలాఫలకానికి శంకుస్థాపన చేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖన్, మండల అధికారులు, ప్రతినిధులు, చింతకాని మండల ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, ఖమ్మం మార్కె ట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్, జిల్లా కాంగ్రె స్ సీనియర్ నాయకులు కన్నెబోయిన గోపి, మండల యువ జన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే పాషా, ఆలస్యం బసవయ్య , ముత్తినేని వెంకటేశ్వర్లు, కంభం వీరభద్రం,వివిధఅనుబంధ సంఘ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల గ్రామపంచాయతీ సిబ్బంది,కాంగ్రెస్ శ్రేణులు, పాల్గొన్నారు.

## ఎన్నో సంవత్సరాల కల నెరవేర్చిన రోజు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ఖమ్మం జిల్లా చింతకాని మండలం పరిధిలోని చినమండవ గ్రామంలో గత పది సంవత్సరాల నుంచి బస్సు సౌకర్యం లేక గ్రామ ప్రజలు మరియు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి గ్రామ పార్టీ అధ్యక్షులు పర్చగాని వెంకటరాములు తీసుకెళ్లగా స్పందించిన డిప్యూటీ సీఎం బస్సు సౌకర్యాలు కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పర్చగాని వెంకటరాములు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి బస్సు రాక విద్యార్థులు మరియు గ్రామస్తులు బస్సు లేక ప్రయాణం చేయడానికి ఎన్నో అవస్థలు పడేవారు, దీని దృష్టిలో ఉంచుకొని గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కలిసి విషయాని చెప్పగానే స్పందించి మా గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం చేపట్టిందని, అలాగే మహిళలు ఉచిత ఫ్రీ బస్సు వినియోగించుకోగలరన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు డోకుపర్తి గోపాల్ రావు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

### విద్యార్థులకు ప్యాడ్స్,నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన బాత్క శేఖర్ యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని అల్లందేవి చెరువు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్యాడ్స్ నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదగాలని చదువుల్లో రాణించి తల్లిదండ్రుల పేరును నిలబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వకుల,గ్రామ ప్రజలు గుండు రాజు,బి. ఉపేందర్, గాలయ్య, నర్సింహ, జంగయ్య, భగవంత్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం లో గ్రామ ప్రజలు

### హెచ్ఎం నందకుమార్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల పరిధిలోని దేవుని గుట్ట తండా గ్రామంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన వారోత్సవాన్ని గ్రామంలో గ్రామ ప్రజలతో పలు వీధులలో తిరుగుతూ ర్యాలీగా చిన్నపిల్లలకు నులిపురుగుల నివారణ కోసం మందులను వాడాలని 15 రోజులకు ఒకసారి ఈ టాబ్లెట్లను వేసుకున్నట్లయితే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండడానికి వీలుంటుంది అన్నారు. ప్రతి ఒక్కరూ వారి కుటుంబంలోని పిల్లలకు నుడి పురుగుల నివారణ కోసం ఆల్బెండ్రా జన్ టాబ్లెట్లను వాడడంతో నులిపురుగులు రాకుండా నిర్మూలన చేయడం జరుగుతుందన్నారు, పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే పౌష్టిక రమైన ఆహారం తీసుకున్నప్పుడే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటూరని ప్రైమరీ పాఠశాల హెచ్ఎం నందకుమార్ గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డీ వార్మింగ్ మందుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఎడపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో 1నుండి 19ఏళ్ల లోపు వారికి నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పాఠశాలల్లోని విద్యార్థులకు ఈ మాత్రలను అందజేశారు. ఎడపల్లి అంగన్ వాడి కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శాహిస్తా ఫిర్దౌస్,సూపర్ వైజర్లు దేవెందర్, రాజేశ్వర్, ఏఎన్ఎం సరిత, అంగన్వాడి టీచర్ తులసి,ఆశవర్కర్ మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్దిచంద్రకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండలంలోని రామేశ్వరపల్లి గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఆయనప్రజలకు మరిన్ని సేవలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాల్ రెడ్డి, నరసింహారెడ్డి,పెద్ద మల్లారెడ్డికాంగ్రెస్ పార్టీ నాయకుడు టెంట్ హౌస్ స్వామి,వడ్ల శ్రీనివాస్, పుట్ట బాలు, పిల్లి సంతోష్,బండి గణేష్ గౌడ్ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా గజ్జల రామకృష్ణ జన్మదిన వేడుకలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు, ఉద్యోగుల జేఏసి చైర్మన్ గజ్జల రామ్ కిషన్ జన్మదిన సందర్భంగా గురువారం వరంగల్ నగరంలోని డాన్ బాస్కో అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు అనాధ పిల్లల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, సంఘ నాయకులు తమ పుట్టినరోజు కానీ, పెళ్లిరోజు వేడుకలను ఇలా జరుపుకోవాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జిల్లా సంఘ నాయకులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాజె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, లావుడియా హేమానాయక్, సహాధ్యక్షులు, అధ్యక్షులు గద్దల రాజు, పోలసాని దుర్గారావు, ఇంద్రసేనారెడ్డి, సహాయ కార్యదర్శులు రామకృష్ణ, చిరంజీవి, ప్రచార కార్యదర్శి శంకేసి రాజేష్, గజ్జల కుమారస్వామి, సత్య నారాయణ, గణేష్ , ఐసిడిఎస్ నాయకులు కుమారస్వామి, ప్రవీణ్, తెలంగాణ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రాష్ట్ర అధ్యక్షులు జగన్నాథం ప్రవీణ్, తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సాంబయ్య, మల్లేశం జిల్లా నాయకులు వెంకన్న, ప్రశాంత్, కరుణాకర్ రెడ్డి, చందు, సతీష్, నాగేశ్వరరావు, కిషన్ నాయక్, లింగమూర్తి, ఆనందరావు శుక్రుమియా, ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు. టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు, తాలూకా అధ్యక్ష కార్యదర్శులు, వివిధ డిపార్ట్మెంట్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, సంఘ నాయకులు హాజరై శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపినారు.

## క్రైస్తవ సమస్యలపై స్పందించిన ఉపముఖ్యమంత్రి భట్టి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండల పర్యటనలో భాగంగా నాగులవంచ గ్రామంలో అంబటి శాంతయ్య ఇంటి వద్ద చింతకాని మండల పాస్టర్ ఫెలోషిప్ కమిటీ వారు కలిసి ప్రతి గ్రామంలో క్రైస్తవులు చనిపోతే సమాధి చేసుకోవడానికి స్థలం లేదని ఎన్నోసార్లు అధికారు మా గోడు చెప్పిన వినలేదని గతంలో ఉమ్మడిగా స్మశానవాటికలు ఉంటే ఇప్పుడు అవి హిందువు స్మశాన వాటిక గా పేరు మార్చుకున్నారు దాంట్లో సమాధి చేయడానికి వీలు లేదని చెప్పడంతో క్రైస్తవ చాలా ఇబ్బంది పడుతున్నారు అందుకే ఉపముఖ్యమంత్రి విద్యుత్ ఆర్థిక శాఖ మాత్యులైన మల్లు భట్టి విక్రమార్కని కలిసి వారికున్న సమస్యలు తెలియజేయగా వారు సానుకూలంగా స్పందించి ఈ సమస్యను త్వరలోనే తీరుస్తానని వారు తెలియజేశారు .ఇట్టి కార్యక్రమంలో పాస్టర్స్ మాజీ అధ్యక్షులు మంగారావు గౌడ్, డేవిడ్ రాజు, చౌరి , సెక్రటరీ మహిమ కుమార్, ఆదం విద్యాసాగర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగులను నివారనకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి.కళావతి భాయి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి

జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల యందు డి వార్మింగ్ మాత్రల పంపిణీ డాక్టర్ బి.కళావతి భాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలోని చిన్నారులు నులిపురుగులను నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరిగిందని, ఏడాది నుండి 19 ఏళ్ల వయసు లోపు పిల్లలందరికీ ఈ మాత్రలు ఇవ్వడం జరిగిందని, ఇది పిల్లలకు ఎదుగుదలకు దోహదం చేచేస్తాయని, జిల్లాలో దాదాపు 1,74,240 మంది పిల్లలకి ఇవ్వడం జరుగుతుందని వేసుకొని పిల్లలకు 27 వ తేదీన వేసేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా పిల్లలందరికీ ఏడాదికి రెండు సార్లు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్నామని, పిల్లల్లో ఉన్న నులిపురుగులను ఈ మాత్ర నివారిస్తుందని, ఏడాది నుంచి రెండేళ్ల వయస్సు గల పిల్లల కు 200 ఎంజి, సగం మాత్ర,నీటిలో కలిపి త్రాగించాలని , మూడేళ్ల నుండి 19 వయస్సు గల పిల్లలకు 400ఎంజి మొత్తం మాత్ర నమిలి మింగాలని కోరుతూ,వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, మెప్మా, అన్ని సంక్షేమ హాస్టల్స్, కళాశాలలో , అంగన్వాడి సెంటర్లలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, సబ్ సెంటర్లలో వేయడం జరుగుతుందని పేర్కొ న్నారు. అదేవిధంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అంబరీష్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ, ఆల్బెండజోల్ మాత్ర వేసుకున్న కొంద రు, పిల్లలకు వాంతులు, వికారం,కలిగితే వెంటనే జాగ్రత్తలు తీసుకొని వైద్యులకు సమాచారం అందించాలని,అనారోగ్యంతో ఉన్న పిల్లలకు, మాత్రలు వేయవద్దని,అలాగే బలవంతం చేయవద్దని, సూచించడం జరిగింది. ముఖ్యంగా నులి పురుగులు ఉన్న పిల్లల్లో ఎదుగుదల లోపం ఉంటుందని నులిపురుగులు ఏర్పడితే నీరసంగా ఉంటారని చదువులో ఏకాగ్రత కోల్పోతారని, రాత్రిపూట నిద్ర లేకుండా నులిపురుగులు ఇబ్బంది పెడతాయని, పిల్లల్లో కడుపునొప్పికి నులిపురుగులు దారితీస్తాయని, మలబద్ధకం ఏర్పడుతుందని పేర్కొనడం జరిగింది. కావున తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ వరలక్ష్మి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, కె.వి.రాజు,పురుషోత్తం హెల్త్ ఎడ్యుకేటర్స్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, హెచ్ ఈ ఓ రామకృష్ణ, ఎం.ఎల్. హెచ్. పి.దీపిక, స్కూల్ హెచ్ఎం వెంకటేశ్వర్లు,ఆరోగ్య కార్యకర్త అరుణ,రాజేందర్, రేణుక పద్మ ఆశా కార్యకర్తలు, స్కూల్ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9949189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 21-06-2023


## పెద్ద మల్లారెడ్డిహరిజనవాడ పిఎస్ హెచ్ఎం గా ప్రేమ్ గిరి నూతన బాధ్యత స్వీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి హరిజనవాడ స్కూల్ లో ఉపాధ్యాయుల పదోన్నతులలో భాగంగా పిఎస్ హెచ్ఎం గా ఎం వి ఎన్ఎస్ ప్రమోషన్ లో భాగంగా రాఘవపూర్ పాఠశాల నుండిబదిలీపై రావడం జరిగింది. దీనిలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా పాఠశాలలో నూతన యూనిఫామ్ విద్యార్థి విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ప్రేమ్ గిరి, ఉపాధ్యాయులు గోపికృష్ణ, ఉపాధ్యాయురాలు సంగీత, సంధ్య, సి ఆర్ పి ఈశ్వర్, రాజేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గోలకొండ లలిత, సీఏ.రజిత, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణ మందుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

మండల పరిధిలోని అర్వపల్లి కేజీబీవీ పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ వారోత్సవాలను పురస్కరించుకొని నులిపురుగుల నివారణ మాత్రలను పాఠశాల విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ వెంకట రమణ పాల్గొని మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చీనాబ్ బ్రిడ్జిపై చిక్‌బుక్ రైలు

ప్రపంచంలోనే అత్యంత ఎత్తున ఉండే ఆర్చ్ రైలు బ్రిడ్జిపై గురువారం రైల్వే శాఖ రైలు ట్రయల్ రన్‌ను విజయవంతంగా చేపట్టింది. ఎనిమిది బోగీల మెమూ ట్రైన్‌ను ఈ చీనాబ్ బ్రిడ్జిపై ట్రయల్ రన్‌కు పంపించారు. ఈ నమూనా ప్రయాణం విజయవంతం కావడంతో ఈ అత్యున్నత రైల్వే బ్రిడ్జిపై ఇకపై రియాసీ నుంచి బారాముల్లా వరకూ రైలు మార్గం నిర్వహణకు వీలేర్పడుతుందని రైల్వేశాఖ అధికారులు తెలిపారు. ముందుగా ఈ నూతన రైలుమార్గాన్ని, బ్రిడ్జిని రైల్వేబోర్డు సీనియర్ అధికారులు, నార్తర్న్ రైల్వే, కొంకణ్ రైల్వే అధికారులు, సాంకేతిక నిపుణులు క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. తరువాత 46 కిలోమీటర్ల పొడవైన విద్యుద్ధీకరణ రైలు మార్గంపై ఈ రైలు గంటకు 40 కిలోమీటర్ల వేగంతో పయనించిందని రైల్వే మంత్రిత్వశాఖ ఓ ప్రకటన వెలువరించింది. రాంబన్ జిల్లాలోని సంగ్లాదాన్ నుంచి రియాసీ వరకూ ఈ రైలు ప్రయాణం సాగింది. మార్గ మధ్యంలో తొమ్మిది టన్నెల్స్ గుండా రైలు వెళ్లింది. ఇందులో టి 44 టన్నెల్ పొడవే దాదాపుగా 12 కిలోమీటర్ల వరకూ ఉంటుంది. మొత్తం మీద దాదాపు 41 కిలోమీటర్ల వరకూ టన్నెల్స్ గుండానే రైలు సాగుతుంది. సంగ్లాదాన్ నుంచి మధ్యాహ్నం 12.35 నిమిషాలకు బయలుదేరిన రైలు రియాసికి రెండుగంటల ఐదు నిమిషాలకు చేరింది. కశ్మీర్ లోయలోని కొన్ని ప్రాంతాలను దేశంలోని ఇతర ప్రాంతాలకు అనుసంధానించే క్రమంలో భాగంగా అత్యంత సంక్లిష్టమైన ఇంజనీరింగ్ ప్రతిభతో, సాంకేతిక పరిజ్ఞానం వినిమయంతో ఈ చీనాబ్ రైల్వే బ్రిడ్జి రూపొందడం ఓ ఎత్తయితే, దీనిపై ఇకపై రైళ్లు పరుగులు తీయడం మరో కీలక మలుపు అవుతుందని రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సామాజిక మాధ్యమంలో వెల్లడించారు.

## షెడ్యూల్డ్ కులాల సాంఘిక - ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలి

### జాతీయ ఎస్.టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి

షెడ్యూల్డ్ కులాల సాంఘిక – ఆర్థిక అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన అధికారులతో కలిసి నిర్వహించిన సమావేశంలో జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణకై అధికారులు కృషి చేయాలని, షెడ్యూల్డ్ కులాల సాంఘిక – ఆర్థిక అభివృద్ధికి వివిధ ప్రణాళికల రూపకల్పనకు కృషి చేయాలని, ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలని, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రూపొందించిన ప్రణాళికలను షెడ్యుల్డ్ కులాల వారికి అందేవిధంగా చూడాలని అన్నారు. ఈ కమిషన్‌కు ఏదైనా కేసును విచారించే విషయంలో సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు ఉంటాయని, ఏ చిన్న సమస్యను అయినా నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. అధికారులు తమ దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యపై స్పందించి పరిష్కార మార్గాలు చూపాలని అన్నారు. జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాటశాలలు, కళాశాలలో చదువుకునే విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. వారు ఉన్నతంగా చదివి మంచి స్థాయిలో ఉండే విధంగా వారికి కల్పిస్తున్న సంక్షేమ ఫలాలు సమయానికి అందేలా అధికారులు చూడాలని అన్నారు. అందుకు కమిషన్ తరఫున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎక్కడ కూడా హక్కుల ఉల్లంఘన జరుగకుండా చూడాలని పోలీసు వారికి సూచించారు. అనంతరం వివిధ సమస్యలపై వచ్చిన జిల్లాలోని పలు మండలాల భాదితుల వివరాలు అడిగి తెలుసుకొని వినతులను స్వీకరించి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ కు సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యు అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓ లో అలివేలు, నరసింహారావు ట్రైబల్ వెల్ఫేర్ డి.డి. ఎర్రయ్య, డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ కళావతి బాయి ఆర్.సి.ఓ రాజ్యలక్ష్మి, డిప్యుటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ అంబరీష్, మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రకృతిపై శీర్షిక

మనిషి కోసం తపన భయంకర పాశానుల మధ్య
మానవత్వ దీపం కొండెక్కిపోతుంటే...
జగతిని జాగృత పర్చే ..మనసున్న మనిషన్న వాడి జాడేలేక
రోధిస్తున్నది పకృతి మాత ..!
అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్నికనుగొన్నామనీ
భూగోళాన్ని అణుబాంబులా మారుస్తు పకృతిని నాశనం చేస్తూ..
పక్షులు ప్రాణులు కోల్పోతుంటే...
జగతిని జాగృత పర్చే
మనసున్న మనిషన్న వాడి జాడేలేక
రోధిస్తున్నది పకృతి మాత ..!
అమాయక జీవులందరిపై
అడుగడుగున అవాంఛనీయ దుర్ఘటనలు జరుగుతుంటే...
జగతిని జాగృత పర్చే
మనసున్న మనిషన్న వాడి జాడేలేక
రోధిస్తున్నది పకృతి మాత ..!
ధర్మపీఠంపై అధర్మనాట్యకేళి సాగుతుంటే...
జగతిని జాగృత పర్చే
మనసున్న మనిషన్న వాడి జాడేలేక
రోధిస్తున్నది పకృతి మాత ..!
యువతి యువకుల్లారా ఇకనైనా మేల్కొనండి.
పకృతి మాత కన్నీళ్లను తుడిచి
నూతన శకానికి స్వాగతం పలకండి. మంజుల పత్తిపాటి.
చరవాణి:9347042218

మంజుల పత్తిపాటి.

టైమ్స్ఆఫ్ వార్త-బ్యూరో:

## కామ్రేడ్ బాదే రామన్నకు విప్లవ జోహార్లు

### పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులు, ఏఐకేఎంఎస్ (అఖిలభారత రైతుకూలి సంఘం) జిల్లా కార్యదర్శి కా"బాదే రామన్న 5వ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబోయిన కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. కామ్రేడ్ బాదే రాము అమరత్వం పొంది 5 సంవత్సరాలు గడిచినప్పటికీ అతని త్యాగం ఉద్యమాలలో సజీవంగానే ఉన్నది.కామ్రేడ్ బాదే రాము కోదాడ లో నివసిస్తూ జిల్లాలో రైతాంగ ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషిస్తూ రైతాంగ సమస్యల సాధనకై అలుపెరుగని పోరాటం చేశాడు.కూలీ రేట్లు, పాలేర్ల జీతాల పెంపుకై ఉద్యమించాడు.కామ్రేడ్ బాదే రాము కోదాడ మునగాల మధ్యలో రోడ్డు ప్రమాదానికి గురై 19-06-2019 న అమరుడయ్యాడు.అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి ప్రజలకు అండగా నిలబడ్డ కామ్రేడ్ రామన్న త్యాగం మరువలేనిది.అతడు ఏ లక్ష్యం కోసం పోరాడి అమరుడయ్యాడో అది పూర్తి చేయడమే అతనికి ఇచ్చే నిజమైన నివాళి,ఆ అమరుని ఆశయ సాధనకై ప్రజా పోరాటాలు చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ ఎస్ డిఎల్ సి నాయకులు పోలేబోయిన పెద్ద లింగయ్య, వాడకల బయన్న, మధుకర్, సురేష్, విజయ్, వీరషే రంగు వీరేష్, కృష్ణమూర్తి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడు కల్తీసారా ఘటన..

## 34కు చేరిన మృతుల సంఖ్య

తమిళనాడులోని కళ్లకురిచి జిల్లా కరుణాపురంలో కల్తీ సారా మృతుల సంఖ్య గురువారానికి 34కు చేరింది. కరుణాపురం, చుట్టుపక్కల ప్రాంతాల్లో తీవ్ర విషాదఛాయలు నెలకొన్నాయి. అక్రమ, కల్తీసారా తాగి ప్రాణాల మీదకు తెచ్చుకున్న వారి కుటుంబాలలో రోదనలకు అంతులేకుండా పోయింది. కనీసం 34 మంది అత్యంత ప్రాణాంతక మిథనాలు కలిపిన సారా సేవించిన ఘటనలో మృతి చెందారు. కాగా వంద మంది వరకూ చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇప్పటికీ పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అధికారులు గురువారం తెలిపారు. రాష్ట్రంలోని ఉత్తర జిల్లాలో జరిగిన ఈ దారుణ ఘటన రాజకీయ విమర్శలు, ప్రతివిమర్శలకు దారితీసింది. అధికారంలోని డిఎంకె ప్రభుత్వం కల్తీ సారా వ్యాపారాన్ని అడ్డుకోలేకపోతోందని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. దీనిపై డిఎంకె నేతలు ఎదురుదాడికి దిగారు. ఇది సామాజిక అంశం అయిందని, అయినా ఇటువంటి ఘటనలు కేవలం డిఎంకె హయాంలోనే జరిగాయనే వాదన పనికిరానిదని తెలిపారు. ఇక్కడ జరిగిన ఘటనపై ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్పందించారు. ఇటువంటి దారుణాలు జరగకూడదు. తనకు ఈ విషాద ఘటన దిగ్భ్రాంతిని, ఆవేదనను కల్గించిందని తెలిపారు. మిథనాలు మిశ్రిత ప్రత్యేక సారా తాగడం ఈ దారుణానికి దారితీసిందని, ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తాను సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ఘటనపై ముఖ్యమంత్రి స్టాలిన్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. మద్రాసు హైకోర్టు రిటైర్డ్ జడ్జి బి గోకుల్‌దాస్ సారధ్యంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చారు. ఇటువంటి ఘటనలు ఇకపై జరగకుండా చేసేందుకు చేపట్టే చర్యల విషయంలో ఈ కమిషన్ సిఫార్సులు వెలువరిస్తుందన్నారు. మృతుల కుటుంబాలకు రూ 10 లక్షల పరిహారం చొప్పున అందిస్తారు. చికిత్స పొందుతున్న వారికి తలో రూ 50,000 సాయం అందిస్తారని వెల్లడించారు. కల్తీసారా ఘటనపై రాష్ట్ర హోం శాఖ కార్యదర్శి , డిజిపిలు నివేదిక అందిస్తారని, తరువాత చర్యలు ఉంటాయని వివరించారు. కాగా ఈ విషపూరిత కల్తీ మద్యం విక్రయంతో సంబంధం ఉందని పేర్కొంటూ ఇప్పటివరకూ ఓ వ్యక్తిని అరెస్టు చేశారు. సారా వ్యాపారులకు మిథనాలు ఎక్కడి నుంచి అందిందనేది గుర్తించి , సరఫరాదారులను శిక్షించడం జరుగుతుందన్నారు. కల్తీసారా కాటు సంభవించిన కరుణాపురం మృతులలో ఇద్దరు మహిళలు , ఒక ట్రాన్స్‌జెండర్ కూడా ఉన్నారు. జరిగిన దారుణంతో ఈ ప్రాంతం అంతా విషాదభరితం అయింది. ఈ ప్రాంతాన్ని రాష్ట్రంలో ప్రతిపక్ష నేత ఎడప్పడి కె పళనిస్వామి సందర్శించారు. బాధిత కుటుంబాలను సందర్శించారు.

### కల్తీసారాతో కాదని అధికారుల తొలి బుకాయింపు

బుధవారం ఈ ప్రాంతంలో కల్తీసారాతో ఐదుగురు చనిపోగా జిల్లా అధికారులు పెద్దగా స్పందించలేదు. వేరే మరణాలు, కల్తీసారా తాగి చావలేదని బుకాయించినట్లు తెలిసింది. అప్పటికే ఐదుగురు చనిపోయినా ఈ కోణంలో స్పందించలేదని వెల్లడైంది. ఈలోగా చాలా మంది తమ ఇళ్లల్లోనే ఈ కల్తీసారా సేవించడంతో పరిస్థితి విషమించింది. మృతుల సంఖ్య పెరిగిందని వెల్లడైంది.

### ఇది సరయా మోడల్ ప్రభుత్వం

### రేపు నిరసనలకు అన్నామలై పిలుపు

ఘటనపై రాజకీయ విమర్శలు తీవ్రతరం అయ్యాయి. సామాజిక మాధ్యమంలో పెద్ద ఎత్తున స్పందనలు వెలువడ్డాయి. ఇది ద్రవిడయన్ మోడల్ కాదు సరయా మోడల్ అని విమర్శించారు. రాష్ట్రంలోని స్టాలిన్ ప్రభుత్వం అసమర్థతకు నిరసనగా ఈ నెల 22న రాష్ట్రవ్యాప్త నిరసనలకు దిగుతున్నట్లు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కె అన్నామలై ప్రకటించారు. పోలీసు స్టేషన్, కోర్టుకు సమీపంలోనే పెద్ద ఎత్తున కల్తీసారా కేంద్రాలు ఉన్నాయని ప్రతిపక్ష నేతలు మండిపడ్డారు.

# సింగరేణిపై కాంగ్రెస్,బిజెపి కుట్ర

(మొదటి పేజీ తరువాయి)..



చెప్పారని గుర్తు చేశారు. కానీ ఇవాళ ఏం జరిగిందని ప్రశ్నించారు. ఇప్పుడు కాంగ్రెస్, బిజెపి కలిసి సింగరేణిని ఖతం చేసే ప్రయత్నం చేస్తు న్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరో 8 స్థానాలు గెలిచిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు సింగరేణి బొగ్గు గనులను ప్రైవేట్ పరం చేస్తున్నాయని మండిపడ్డారు. ఉద్దేశ పూర్వకంగా సింగరేణికి కోల్ బ్లాక్స్ కేటాయించడం లేదని చెప్పారు. సిఎం రేవంత్ రెడ్డి బొగ్గు గనుల యాక్షన్‌ను ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. 16 ఎంపిల పవర్ ఏంటో ఎపిని చూస్తే తెలుస్తుందని ఉద్ఘాటించారు. రేవంత్ ఎందుకు ఆపడం లేదు. కేసుల భయమా? అని ఎద్దేవా చేశారు. సింగరేణి మెడ మీద కేంద్రం కత్తి పెడితే సిఎం రేవంత్ ఆ కత్తికి సాన పడుతు న్నారని ఎద్దేవా చేశారు. సింగ రేణికి ప్రమాదం వస్తే కాపాడేది బిఆర్ఎస్ మాత్రమే నని స్పష్టం చేశారు. ఒరిస్సా, గుజరాత్‌లో ప్రభుత్వ సంస్థలకు ఇచ్చి ఇక్కడ సింగరేణికి బొగ్గు బ్లాక్స్ ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. సింగరేణి వేలంలో ఎందుకు పాల్గొనాలని నిలదీశారు. ఇక్కడ ఉన్న ఎంపిలు చేత కానివారా? అని కెటిఆర్ మండిపడ్డారు. సింగ రేణికి బొగ్గు గనులు కేటాయించకుండా ఉద్దేశపూర్వకంగా చేస్తున్న కుట్ర ఇది. రేవంత్ రెడ్డి వ్యతిరేకత ఎందుకు మాయ మైంది. ముఖ్యమంత్రిగా వేలం పాటలో పాల్గొంటామని చెబుతున్నారు. ఇది దారుణం అని కెటిఆర్ మండిపడ్డారు. కేంద్రం మా మెడ మీద కత్తి పెట్టినా బొగ్గు గనులు వేలం వేయకుండా చూశాం. తొమ్మిదిన్నరేండ్లు సింగరేణిని కాపాడుకున్నాం. సింగరేణి లాభపడితే మన రాష్ట్రానికి లాభం జరుగుతుంది. కార్మికులు లాభపడుతారు. సింగరేణి కార్మికులు జంగ్ సైరన్ ఊదితే దక్షిణ భారతదేశం అంధకారంలోకి వెళ్తుందన్నారు. బొగ్గు గనులను వేలం పెట్టవద్దని నాడు పిసిసి అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి ప్రధాని మోడీకి లేఖ రాశారన్నారు. కానీ ఇప్పుడు బొగ్గు గనుల వేలంలో సింగరేణి పాల్గొనాలని కిషన్ రెడ్డి చెబితే, రేవంత్ రెడ్డి పాల్గొంటానని ఎందుకు చెబుతున్నారని ప్రశ్నించారు. వేలం లేకుండా సింగరేణికి గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో ఒడిశాలో రెండు గనులను నైవేలీ లిగ్నైట్ కంపెనీకి, గుజరాత్‌లోని గనులను అక్కడి ప్రభుత్వరంగ సంస్థలకు వేలం లేకుండా కేటాయించారని గుర్తు చేశారు. తమిళనాడులోనూ ప్రభుత్వరంగ సంస్థలకు వేలం లేకుండా కేటాయించారన్నారు.

### 2021, డిసెంబర్ 8న కేంద్రానికి నాటి సిఎం కెసిఆర్ లేఖ

బొగ్గు గనులను వేలం వేయొద్దని 2021, డిసెంబర్ 8న కేంద్రానికి నాటి సిఎం కెసిఆర్ లేఖ రాశారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికి బొగ్గు గనులను అప్పగించాలని లేఖలో పేర్కొన్నారు. బీహార్‌లోని చెస్నా అనే ప్రాంతంలో ఆనాడు బొగ్గు బావిలో ప్రమాదం జరిగి వందల మంది కార్మికులు చనిపోయారు. నాటి కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనులు అన్ని ప్రభుత్వ రంగ సంస్థల కిందనే ఉండాలని, ఉంటేనే రక్షణ చర్యలు తీసుకోవ డానికి అవకాశం ఉంటుందని చెప్పి, 1975-76లో నాటి కేంద్ర ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకుంది. దానిని ఉటంకిస్తూ కెసిఆర్ లేఖ రాశారు. ప్రస్తుతం సింగరేణిలో 51 శాత రాష్ట్రం వాటా, 49 శాతం కేంద్ర వాటా ఉంది. కాబట్టి సింగరేణికే బొగ్గు గనులు కేటాయించాలని కెసిఆర్ అడిగారు. నాటి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి డిసెంబర్ 11, 2021 ప్రధానికి లేఖ రాశారు. నాలుగు బొగ్గు గనుల వేలాన్ని నిలిపివేయా లి. వేల మంది వర్కర్లు రోడ్డున పడతారని చెప్పారు. కానీ ఇవాళ బొగ్గు గనుల వేలంలో పాల్గొంటామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చేత చెప్పించారని కెటిఆర్ గుర్తు చేశారు.

### ఉద్దేశపూర్వక కుట్ర

మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బొగ్గు మంత్రిత్వ శాఖ ద్వారా ఏ టెండర్, వేలం లేకుండా.. ఒడిశాలో రెండు గనులను నైవెల్లి లిగ్నైట్ లిమిటెడ్‌కు అప్పగించారు. గుజరాత్‌లో గుజరాత్ మినరల్ డెవపల్‌మెంట్ కార్పొరేషన్, గుజరాత్ ఇండస్ట్రీ పవర్ లిమిటెడ్‌కు 2015లో నాలుగు బొగ్గు గనులు అప్పజెప్పారు. ఒకవైపు ఒడిశాలో రెండు, గుజరాత్‌లో రెండింటికి ఐదు బొగ్గు గనులు అప్పజెప్పారు. తమిళనాడులోనూ ప్రభుత్వ రంగ సంస్థకు బొగ్గు గనులు వేలం లేకుండా ఇచ్చారు. ఆదానీకి బైలదిల్లా గని కేటాయించడం వల్ల విశాఖ ఉక్కు నష్టాల్లోకి వెళ్లింది. కానీ వైజాగ్ స్టీల్ ప్లాంట్ నష్టాల్లో పోయింది ప్రయివేటీకరణకు అప్పగిస్తున్నామని కొందరు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. సింగరేణి విషయంలో కూడా అదే వైఖరి అవలంబిస్తారు. సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా ఉద్దేశపూర్వకంగా చేస్తున్న కుట్ర ఇది. రేవంత్‌రెడ్డి వ్యతిరేకత ఎందుకు మాయమైంది. ముఖ్యమంత్రిగా వేలం పాటలో పాల్గొంటామని చెబుతున్నారు. ఇది దారుణం అని కెటిఆర్ మండిపడ్డారు. 16 ఎంపి సీట్లు వస్తే కేంద్రంలో మనం నిర్ణయాత్మకంగా ఉంటామని కెసిఆర్ చెప్పారని గుర్తు చేశారు. ఈరోజు బిఆర్ఎస్‌కు లోక్ సభ స్థానాలు వస్తే కేంద్రంలో నిర్ణయాత్మక స్థానంలో ఉండేవారమని మరోమారు కెటిఆర్ పునరుద్ఘాటించారు.